## మందరం రాచపల్లెలో ఘనంగా
# ఉమామహేశ్వరస్వామి కళ్యాణోత్సవం

రాజంపేట అర్బన్, మే 11 ప్రభాతవార్త



మండలంలోని మందరం రాచపల్లెలో గురువారం ఉమామహేశ్వరస్వామి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. గ్రామంలో 3 రోజులుగా ఉమామహేశ్వ రస్వామి విగ్రహప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. చివరిరోజు కళ్యాణోత్సవం, కుంభాభిషేకం నిర్వహిం చారు. శాంతిహోమాలను ఏర్పాటు చేశారు. చుట్టుప క్కల ప్రలు కళ్యాణోత్సవానికి భారీగా తరలివచ్చారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. విగ్రహ ప్రతిష్ఠ, కళ్యాణోత్సవంలో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, స్థానిక వైకాపా నేతలు తంబెల వేణుగోపాల్‌రెడ్డి, వెలగచర్ల గంగిరెడ్డి, అత్తిరాల ఆలయకమిటి ఛైర్మన్ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శుక్రవారం 12 మే 2023


## మొక్కలు నాటేందుకు మంత్రిని అనుమతి కోరిన సర్పంచి హబీబ్

పీలేరు, మే 11 ప్రభాతవార్త:



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్

పీలేరు ఫారెస్టు పరిధిలో 10వేల మొక్కలు నాటేందుకు అనుమతి మంజూరు చేయాలని రాష్ట్ర మం త్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా వినతిపత్రం లో కోరారు. గురువారం సదుం మండలంలో గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి పీలేరు పట్టణంలో కాలుష్య నివారణ కొరకు వివిధ మొక్కలు నాటేందుకు ఫారెస్టు అధికారులచే అనుమతి మంజూరు చేయాలని కోరగా స్పందించిన మంత్రి జిల్లా ఫారెస్టు అధికారికి మొక్కలు పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించినట్లు సర్పంచి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, మగ్బుల్‌బాషా, నాగభూషణం, వాలంటీర్ వెంకటరమణారెడ్డి, సదుం ఎంపీడీఓ వరప్రసాద్, ఈవో ప్రసాద్‌రెడ్డి, రవికుమార్, కుసుమశేఖర్‌రెడ్డి, అబీద్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్.. బానిసలు..!

## చిన్నారులు యువతలో ఉన్మాద లక్షణాలు

## గంటల తరబడి స్క్రీన్ ఎఫెక్ట్ కంటికి ఇబ్బందులు

## పిల్లల్లో తలెత్తుతున్న మానసిక సమస్యలు



రాయచోటి, మే 11 ప్రభాతవార్త :

దేశంలో కరోనా సమయంలో పాఠశాలలు మూతపడ్డ నేపథ్యంలో విద్యార్థులకు ఆన్లైన్ తరగతులు పుణ్యమా అంటూ మొబైల్ సావాసం పెరిగింది సాంకేతిక విప్లవం మాటున పుట్టుకొస్తున్న కొత్త కొత్త యాప్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి . గంజాయి డ్రగ్స్ కు బానిసలైన యువత ఏ విధంగా ఉన్మాదులుగా మారుతున్నారు. మొబైల్ ఫోన్స్‌లో ఉండే యాప్ ఆటలకు చిన్నారులు యువత బానిసలు అవుతున్నారు అదే లోకంగా గడుపుతున్నారు. ఫలితంగా మానసిక రుగ్మతలకు లోనవుతున్నారు ఉన్మాదులుగా తయారవుతున్నారు. ఆన్లైన్ తరగతుల పేరుతో విద్యార్థులు సెల్ ఫోన్ల వాడకం పెరిగింది.తరగతులు అయిపోగానే గేమ్స్ ఆడడం చాటింగ్ చేయడం అనవసరమైన వీడియోలు చూడడమే చేస్తున్నారు. చదువు పై ఏకాగ్రత ఉండడం లేదు ప్రస్తుతం పాఠశాలల యధావిధిగా జరుగుతున్న చదువుపై దృష్టి పెట్టడం లేదు ఎప్పుడు ఏదో ఒక యాప్ తో కాలక్షేపం చేస్తున్నారు ముఖ్యంగా యాప్ గేమ్స్ పట్ల పిల్లలు ఆకర్షణ ఆకర్షితులు అవుతున్నారు వీటిల్లో రకరకాల ఆటలు ఉంటున్నాయి ఆ పిల్లలు కాలక్షేపం కోసం సరదాగా ఆటలు మొదలెడుతున్నారు క్రమంగా దీనికి బానిసలు అవుతున్నారు పిల్లల ఉత్సాహముతో ఒక్కో లెవెల్ పెంచుతూ రోజుకు 8 గంటల నుంచి పది గంటల వరకు ఆడుతున్నారు మిగిలిన సమయంలో నూ ఆటపైన ఏకాగ్రత పెడుతున్నారు తల్లిదండ్రులు వద్దని చెబుతున్న వినడం లేదు కొంతమంది అయితే ఆటలో పడి భోజనం పట్ల కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు కొన్ని యాప్ గేమ్స్ సామూహికంగా ఆడుకుని ఎలుచుబాటు ఉంది ఎవరి ఇంటి వద్ద వారే ఉండి నలుగురైదుగురు కలిసి గేమ్స్ ఆడుకోవచ్చు అందరూ లైవ్



లో ఉంటూ ఒకరితో ఒకరికి మాట్లాడుకుంటూ పోటాపోటీగా గేమ్స్ ఆడుతున్నారు ఆ గేమ్స్‌కి బానిసలుగా మారి మానసిక స్థితిని కోల్పోతున్నారు తల్లిదండ్రులు గట్టిగా మందలిస్తే ఇంట్లో వస్తువులను పగలగొట్టడం తల్లిదండ్రులపై తిరగబడడం మారి కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటన చోటు చేసుకుంటున్నాయి ఇటీవల కాలంలో సైకియాట్రిస్ట్ లు సైకాలజిస్ట్ ల వద్దకు వచ్చే ప్రతి 10 మందిలో ఎనిమిది కేసులు ఇలాంటివి ఉంటున్నాయి. కొంతమంది పిల్లలు తల్లిదండ్రులు ఫోను చూడొద్దని మందలించిన ఫోన్ అందుబాటులో లేకపోయినా ఇంట్లో వస్తువుల పై ప్రతాపం చూపిస్తున్నారు మొబైల్ ఆటలతో పిల్లలు మానసికంగా అనేక సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు విచ్చలవిడి వాడకం కారణంగా మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి పిల్లలపై పేను ప్రభావాన్ని చూపిస్తుంది పిల్లల్లో జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది నిద్రకు దూరం అవడం వంటివి ప్రధానంగా కనిపిస్తున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోవడంతో మొండితనం చిరాకు అసహనం కోపాన్ని ప్రదర్శిస్తున్నారు. తగినంత విశ్రాంతి లేకపోవడం వల్ల నాడీ వ్యవస్థ పై ప్రభావం పడుతుంది ఏకాగ్రత కొరవడి చదువు దెబ్బతింటుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు పిల్లలను నిర్వీర్యం చేసే ఇటువంటి ఆటలపై ప్రభుత్వం నిషేధం విధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి డాక్టర్ల సూచనలు :**

పిల్లల ఫోన్లు వాడకంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని డాక్టర్లు సూచిస్తున్నారు ఆన్లైన్ క్లాసులో పేరుతో పిల్లలు ఫోన్లు వాడకం పెరిగింది. క్లాస్ అయిపోగానే గేమ్స్ ఆడము చాటింగ్ చేయడమో అనవసరమైన వీడియోలు చూడడమే చేయడమే జరిగి వాటికి బానిసలుగా మారి మానసిక స్థితిని కోల్పోతున్నారు భౌతికంగా వ్యాయామ లేకపోవడంతో ఊబకాయం మధుమేహం కళ్ల జబ్బులు గ్యాస్టిక్ సమస్యలు తలెత్తడం జరుగుతుంది. అదేవిధంగా కోపం పెరగడం విసుకు చెందడం చేరాక పడడం శ్రద్ధ ఉంచకపోవడం చేతిలో ఉన్న వస్తువులు విసిరి వేయడం మానసిక శరత్వాన్ని కోల్పోవడం అంటివి సంభవిస్తున్నాయి. వీటిని నియంత్రించడానికి తల్లిదండ్రులు పిల్లలకు భౌతిక వ్యాయామం ఉండేలా చూడడం మెడిటేషన్ స్నేహపూర్వక వాతావరణం కల్పించి ఫోన్ అతివాడకు మల్ల కలిగే దుష్పరిమాణాలు వివరించడం చేయాలి. అదేవిధంగా యాప్ కంట్రోల్ ను వాడడం ద్వారా పరిమిత సమయం మాత్రమే ఉపయోగించేలా చూడవచ్చు. సమస్య తీవ్రతను బట్టి అందుబాటులో ఉన్న మానసిక వైద్య నిపుణులను సంప్రదించి పరిష్కారం అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజా సంక్షేమానికి నిరంతర కృషి

## - గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





లక్కిరెడ్డిపల్లె, మే 11, ప్రభాతవార్త:

సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం పందిళ్లపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన అధికారులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో కలిసి వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ బుక్‌లెట్‌లోని వివరాల మేరకు పథకాలు వర్తించాయా లేదా అని లబ్ధిదారులను ఆరా తీశారు. సంక్షేమ పథకాల అమలు తీరు, లోటుపాట్లతో పాటు సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు మీ ముందుకు వచ్చామని ఎమ్మెల్యే ప్రజలతో చెప్పారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీలు, కాలువలు ఏర్పాటు చేయాలని ఇంటి పట్టా మంజూరు చేసినా ఇంటి స్థలం చూపించలేదని, పెన్షన్ ఇప్పించాలని ఎమ్మెల్యేకి సమస్యలు విభాగాల అధికారులకు, సచివాలయ ఉద్యోగులకు ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన అందించే దిశగా ముందుకు సాగుతున్నారని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అవినీతికి తావులేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ చేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డయ్య, మాజీ ఎంపీటీసీ రాజేంద్రరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, ఎంపీటీసీ ఎల్లమ్మ, సర్పంచ్, సుబ్బమ్మ, మాజీ సర్పంచ్ రవిరాజు, తహసీల్దార్ నరసింహులు, ఉద్యానశాఖాధికారి నాగమణి, ఎంఈవో చక్రియ నాయక్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ కృష్ణయ్య, వెలుగు ఏపీఎం నిరంజన్, వ్యవసాయాధికారి కిశోర్ నాయక్, ఏపీవో పెంచలయ్య, వెంకటరమణ, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎసిబి దాడుల నేపథ్యంలో బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మూకుమ్మడి బదిలీలు

### సబ్‌రిజిస్ట్రార్‌తో సహా నలుగురిపై బదిలీ వేటు

### బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్‌గా డి.మహబూబ్‌బాషా

రాజంపేట అర్బన్, మే 11 ప్రభాతవార్త

బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు నిర్వహించిన దాడిలో అక్రమంగా, భారీగా నగదు లభించిన నేపథ్యంలో ఆ కార్యాలయంలో కీలక ఉద్యోగులందరిపై బదిలీ వేటు పడింది. ఈ మేరకు శాఖాపరమైన చర్యలకు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రామక్రిష్ణ ఆదేశాల మేరకు గురువారం కర్నూలు డిఐజి సబ్‌రిజిస్ట్రార్‌తో సహా నలుగురిని బదిలీ వేటు వేశారు. ఈ మేరకు బదిలీ ఉత్తర్వులు వెలువడ్డాయి. సబ్‌రిజిస్ట్రార్ జి.శ్రీనివాసమూర్తిని కడప రీజనల్ ఆఫీసులో చిట్స్ విభాగంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. అలాగే సీనియర్ అసిస్టెంట్ జెవి రవిప్రకాష్‌ను అన్నమయ్య జిల్లా రాయచోటి కార్యాలయానికి బదిలీ చేశారు. జూనియర్ అసిస్టెంట్ పి.సురేంద్రను కడప జిల్లా కార్యాలయానికి బదిలీ చేశారు. ఆఫీసు సబార్డునేట్ ఎ.వెంకటసుబ్బయ్యను కడప జిల్లా రిజిస్ట్రర్ కార్యాలయానికి బదిలీ చేశారు. మూకుమ్మడి బదిలీల అనంతరం ముద్దనూరు సబ్‌రిజిస్ట్రార్ డి.మహబూబ్‌బాషాను డిప్యుటేషన్‌పై బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్‌గా నియమించారు. కడప జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ వి.నరేష్‌ను, అలాగే జూనియర్ అసిస్టెంట్ ఎ.శ్రీలతలను ముద్దనూరు ఆఫీసు సబార్డునేట్ డి.చరణ్‌కుమార్‌లను బదిలీ చేస్తూ కర్నూలు డిఐజి పిజిఎస్ కళ్యాణి ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణం బదిలీ ఉత్తర్వులు అమలు చేయాలని బద్వేల్‌లోని నలుగురిని రిలీవ్ చేయాలని డిఐజి బదిలీ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

# రాష్ట్రంలో తాలిబన్ తరహా పాలన

## - కష్టాలలో ప్రజలు.. విలాసాల్లో జగన్

## - మన రాష్ట్రనికి ఇదేం కర్మ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి



సంబేపల్లె, మే 11, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్రంలో తాలిబన్ తరహా పాలన ఉందని ఆర్థిక ఇబ్బందుల్లో ప్రజలు .. విలాసాల్లో జగన్‌రెడ్డి ఉన్నారని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండల పరిధిలోని ప్రకాష్‌నగర్ కాలనీ గ్రామ పంచాయతీలో రేగడిగుంటగారి పల్లె నగిరి గుండ్రేవారిపల్లె, దాసరివాండ్లపల్లె, మీనంరెడ్డిగారి పల్లెలో మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని మండల నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జగన్‌మోహన్‌రెడ్డి తాలిబన్ తరహా పాలనపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు వింటూ ముందుకు కదలారు. ప్రతి ఇంటా రమేష్‌కుమార్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం, కర్పూర హారతులతో మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువులపై అధికంగా ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారు. చెత్త పన్ను, ఇంటి పన్ను, విద్యుత్తు ఛార్జీలు, బస్సు ఛార్జీలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు అధికంగా పెంచారన్నారు. జగన్ అండ్ కో దోచుకోవడం, దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ గ్రామాల అభివృద్ధిపై లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సప్లై నిధులను నవరత్నాల పేరిట దారి మళ్లించడంతో వెనకబడిన కులాల వర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌రెడ్డికి గోడ స్టిక్కర్ల మీద పెడుతున్న శ్రద్ధ గ్రామాల అభివృద్ధిపై చూపడం లేదన్నారు. ముస్లిం మైనార్టీలకు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకున్న నాయకులు వారి సంక్షేమం మరిచారన్నారు. ముస్లిం మైనార్టీలకు జగన్ ప్రభుత్వంలో నరకం చూస్తున్నారన్నారు. మన రాష్ట్రం ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడాలంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు తెలిపారు. ఒక ఏడాది పాటు ఓపిక పట్టండి అన్ని గ్రామాలకు పూర్వ వైభవం వస్తుందని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలన్నీ గతంలో ముస్లింల కోసం చేసిన పథకాలన్నీ మళ్లీ పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చిన్నరెడ్డి యాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శశిధర్‌రెడ్డి, గోపినాథ్‌రెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి, తోక వెంకటరమణ, మండల మైనార్టీ నాయకుడు అబ్దుల్ మునాఫ్, సుబ్బరాజు యాదవ్, కొళ్లఫారం సుబ్బారెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు హరి యాదవ్, భాస్కర్‌రెడ్డి, బైరెడ్డి నాగేశ్వర్ నాయుడు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా గుర్రప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

## స్వామివారిని దర్శించుకున్న అడా ఛైర్మెన్ గురుమోహన్



బద్వేలు అర్బన్, మే 11 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద అగ్రహారంలో గురువారం జరిగిన గుర్రప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పూర్ణ కుంభంతో సాదరంగా స్వాగతం పలికి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికి పట్టు శాలువా, గజమాలతో సత్కరించారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి బద్వేలు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు విశేష సంఖ్యలో తరలివచ్చి గురప్ప స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో బిజ్జం రమణ, ఆవుల శ్రీనివాసులు, గుర్రయ్య, సూర్య, పిచ్చయ్య, అనిల్ కుమార్ రాజుతో పాటు పలువురు వైసీపీ నాయకులు, గ్రామ ప్రజలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీకి ఎంపికైన సంజీవపురం గురుకులం

## - దశ దిశ మారనున్న పాఠశాలలు - జాతీయ విద్యా విధానం అమలు

## - హర్షం వ్యక్తం చేస్తున్న విద్యావేత్తలు



ఓబులవారిపల్లె, మే 11, ప్రభాతవార్త:

కేంద్ర, ప్రభుత్వం విద్యా పరంగా అధిక ప్రాధాన్యత ఇస్తూ కొన్ని మారుమూల ప్రాంతాల్లో ఉన్న గురుకులాలను పీఎంశ్రీకి ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా విద్య పరంగా ఓబులవారిపల్లె మండలానికి అరుదైన అవార్డు దక్కింది. పీఎంశ్రీ(ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకానికి మండలంలోని సంజీవపురం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ఎంపికైంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా జాతీయ స్థాయి ప్రమాణాలు అందుబాటులోకి తేవాలన్న సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఆహ్లాదకర వాతావరణం, ఆధునిక పద్ధతులు, పాఠశాలలకు ఉండే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చనే కేంద్ర యోచన ఈ పథకంలో ఎంపికైన స్కూళ్లను ఆధునిక పద్ధతులకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేస్తారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)కు అనుగుణంగా ఇవి పని చేస్తాయి. వీటి ద్వారా విద్యార్థుల ప్రతిభకు మరింత పదును పెట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. 2022 సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రకటించారు. తొలి విడత దేశ వ్యాప్తంగా 14,500 పాఠశాలలు అప్‌గ్రేడ్ కానున్నాయి. సుమారు రూ.20వేల కోట్లు ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం 60% రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులను కేటాయించాలి. ఒక్కొక్క పాఠశాలకు రూ.46లక్షలకు పైగా ఖర్చు పెట్టనున్నారు. ఈ పాఠశాలలో ఆధునిక ల్యాబ్‌లు, లైబ్రరీ, స్మార్ట్ క్లాస్‌రూంలు, ఆట పరికరాలు, ఆర్డర్ రూం వంటి ఆధునిక, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. వీటి సంరక్షణ, వ్యర్థాల రీసైక్లింగ్, శక్తిసమర్థవంతమైన మౌలిక సదుపాయాలున్నాయి. పాఠ్యాంశాలలో సేంద్రియ జీవన శైలిని ఏకీకృతం చేయడంతో హరిత పాఠశాలలుగా అభివృద్ధి చెందుతాయి. విభిన్న నేపథ్యం, అవసరాలు కలిగిన విద్యార్థులతో భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబించేలా పాఠశాలలను రూపొందిస్తారు. ప్రతి గ్రేడ్‌లోనూ ప్రతి విద్యార్థి సరైన నైపుణ్యాన్ని సాధించడంపై ఈ పథకం దృష్టి సారిస్తుంది. విద్యాబోధన అనుభవ పూర్వక, సమగ్రంగా సంపూర్ణంగా ఉంటుంది. కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఓబులవారిపల్లె మండలంలో విద్యాలయాలు ఎక్కువ. పీఎంశ్రీ పథకానికి నియోజకవర్గంలోని పుల్లంపేట, పెనగలూరు, ఏపీమోడల్ స్కూళ్లు, చిట్వేలి, కోడూరు మండలం అనంతరాజుపేట జడ్పీ హైస్కూల్లు ఎంపికయ్యాయి. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని విద్యా పరంగా మక్కువ చూపించి వారికి ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించాలని, పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని విద్యా వేత్తలు కోరుతున్నారు.

# పిడుగు పడి వ్యక్తి మృతి

## - మరొకరికి తీవ్ర గాయాలు



మృతి చెందిన నారాయణ

లక్కిరెడ్డిపల్లె, మే 11, ప్రభాతవార్త:

మండలంలోని లక్కిరెడ్డిపల్లె రాయచోటి ప్రధాన రహదారిలో దర్గా సమీపంలోని గ్యాస్ గోడౌన్ వద్ద గురువారం రాత్రి పిడుగు పడి గంపల నారాయణ(55) అనే వ్యక్తి మృతి చెందారు. సురేంద్ర అనే వ్యక్తికి కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయని బంధువులు తెలిపారు. మృతుడు నారాయణ సురేంద్రలు ఇద్దరూ కలిసి స్కూలరులో రవీంద్రనగర్ నుంచి లక్కిరెడ్డిపల్లెలో జరుగుతున్న వివాహ వేడుకలకు వస్తుండగా ఒక్క సారిగా గాలీ, వాన విజృంభించడంతో దిక్కుతోచని స్థితిలో దర్గా సమీపంలోకి రాగానే గ్యాస్ గోడౌన్ వద్ద పిడుగు పడి నారాయణ అక్కడికక్కడే మృతి చెందగా సురేంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వెంటనే స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

# ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులందరికీ అందాలి

## మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి.

బ్రహ్మంగారి మఠం, మే 11 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు చిలేకాంపల్లె వీరనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే రఘురామి రెడ్డి హాజరై, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారుకి అందేలా చూడాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క అధికారిని పిలిచి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. అలాగే మండల విద్యా శాఖాధికారి పుల్లయ్య ఉపాధ్యాయుల పట్ల సరైన సూచనలు, అవగాహన కల్పించకుండా విద్యార్థుల చదువులపై అశ్రద్ధ వహించిన ఎంఈవో పుల్లయ్యపైన మండల అధ్యక్షుడు వీరనారాయణ రెడ్డి ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసి అసహనం వ్యక్తం చేశారు. స్థానిక ముస్లింలు, నూర్ బాషా మహమ్మదీయులు తమ శ్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని, శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆయన స్పందించి సంబంధిత అధికారులను పని జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామ గోవింద రెడ్డి, తహసీల్దారు ఈశ్వరయ్య, ఎంపీడీవో వెంగమునిరెడ్డి, మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్థుల మత్తులో తల్లిదండ్రులను విడనాడితే శిక్షార్హులే

బద్వేలు లీగల్, మే 11 ప్రభాతవార్త :

మానవ ప్రపంచంలో తల్లిదండ్రులకు ఒక విశిష్ట స్థానం కలదు. పిల్లలకు తల్లిదండ్రులు దైవంతో సమానమైనప్పటికీ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అనన్యమైన ప్రేమానురాగములతో పెంచి, పెద్ద చేసి ప్రయోజకులను చేసి ఎప్పటికప్పుడు వారి బాగోగులకై తపనపడేవారే తల్లిదండ్రులు. అంతేగాక తమ పిల్లల వర్తమాన, బూత, భవిష్యత్తు కాలాలను దృష్టిలో పెట్టుకొని అహర్నిశలు పిల్లలే తమ సర్వస్వంగా భావించే తల్లిదండ్రులు వృద్ధాప్యము రాగానే తమ పిల్లల శ్రేయస్సును కోరి వారి పేర ఆస్థులను కలుగచేయటం సర్వ సాధారణమే. ఇదే అదునుగా చూసుకొని కొందరు పిల్లలు (కుమారులు గానీ, కుమార్తెలు గానీ) ఆస్థులు తమ వశం కాగానేన్నూ లేక వారి అనంతరం ఎలాగైనా తమకే చెందుతాయనే మత్తులోను కన్న తల్లిదండ్రులను ఆదరించక వారికి సకాలంలో అన్న పానాది ఉపచారములు చేయక, వైద్య చికిత్సలు, సుశ్రూషలు చేయక చిట్ట చివరికి వారిని వీధిపాలు చేసి రద్దీగా ఉండే బస్టాండ్‌లలోను, అనాధాశ్రయాలలోను, చివరకు మూడవ కంటికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా తల్లిదండ్రులను అంతమొందించే పిల్లలు కూడా ఉన్నారనే విషయం తెలుసుకున్న భారత ప్రభుత్వం ఇటువంటి వారికి ఖబడ్దార్ అంటూ ఒక ఉన్నతమైన చట్టం చేసింది. ఈ చట్ట ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పిల్లలు సక్రమంగా చూడకుంటే తల్లిదండ్రుల ద్వారా పిల్లలకు సంక్రమించిన ఆస్థులు తల్లిదండ్రులకే తిరిగి బదలాయించవచ్చు మరియు జీవన భృతి కోరుతూ న్యాయ స్థానాలను మరియు ట్రిబ్యునల్‌లను ఆశ్రయించవచ్చును. వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమ సంఘం మెయింటెనెన్స్ యాక్ట్ 2007 పేరుతో భారత కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా 2011 లో జీవోయంయస్ నెం.49 ప్రకారం పలు నిబంధనలను జారీ చేసింది. వృద్ధులకు అవసరమైన ఆహారం, దుస్తులు, నివాస సదుపాయము, వైద్య, ఆరోగ్య ఖర్చుల బాధ్యత పిల్లలదేనని చట్టం చెబుతోంది. ఖర్చులు చెల్లించకపోతే వారిని జైలుకు కూడా పంపే అవకాశం ఉంది మరియు నేరం రుజువైతే 2 సంవత్సరములు జైలు శిక్ష కూడా విధించవచ్చు. కావున తల్లిదండ్రులున్న పిల్లలు కడు జాగరూకత వహించి ఆస్థులు ఉన్నా, లేకపోయినా, ఆస్థులు చెందచేసినా, చెందచేయకపోయినా జన్మనిచ్చిన తల్లిదండ్రులను విస్మరించుట చట్ట రీత్యా నేరం అని గ్రహించి వారు దివ్యాంగులైనా లేక సవ్యాంగులైనా, పేదలైనా, ధనికులైనా, మరెలాంటి వారైనా కానీ వారి పట్ల శ్రద్ధ వహించి వారి బాగోగులను చూడటం జన్మతః ప్రతి ఒక్క సంతానము బాధ్యతే అని చట్టం ఎరుకపరుస్తోంది. తస్మాత్ జాగ్రత్త.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రగతి సాధనకు కృషి

## జగనన్న విద్యా కానుక కిట్లను ప్రణాళిక బద్ధంగా సరఫరా చస్తాం

## రాష్ట ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కే.ఎస్. జవహర్ రెడ్డి

రాయచోటి, మే 11 ప్రభాతవార్త :

జిల్లాలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో వందశాతం ప్రగతి సాధించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డికి వివరించారు. గురువారం వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు నాడు నేడు జగనన్న విద్యా కానుక కిట్లు, స్పందన అర్జీల పరిష్కారం, గ్రామ వార్డు సచివాలయాలు తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, డీఆర్‌ఓ సత్య నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ముఖ్యమైన 8 అభివృద్ధి సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇందులో భాగంగా ముఖ్యంగా అనీమియా నివారణకు ముమ్మరంగా చర్యలు చేపట్టాలన్నారు. గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారిలో హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తక్కువ బరువు ఉన్న పిల్లలపై ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎన్ సి డి సర్వేలో భాగంగా ఆధార్ కరెక్షన్ చేయడానికి ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి ఉచిత ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని, ఆ దిశగా అధికారులందరూ కూడా పనిచేయాలన్నారు. ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్స్ ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది నియామకం త్వరగా చేపట్టాలన్నారు. శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని చెప్పారు. అలాగే చిన్నపిల్లల ఆధార్ అప్డేషన్ మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల అభివృద్ధిలో నాడు నేడులో భాగంగా ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్ తదితర ప్రాథమిక మౌలిక వసతులు ఉండాలన్నారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు తెరిచిన వెంటనే జగనన్న విద్యా కానుక కిట్లను ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశించారు.

# అభివృద్ధి పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి : కలెక్టర్

కడప మే 11, ప్రభాతవార్త

జిల్లాలో రీసర్వే, భూ సేకరణ పనులతో పాటు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను.. లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి.. సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన, హెల్త్, ఐసిడిఎస్ పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు, స్కూల్ ఎడ్యుకేషన్, గ్రామ, వార్డు సచివాలయాలు, స్పందన గ్రీవెన్స్, గడప గడపకు మన ప్రభుత్వం, అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ల తో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కార్యక్రమానికి.. స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ గణేష్ కుమార్ సం బందిత అధికారులు హాజరయ్యారు. జవహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలనే లక్ష్యం మేరకు అధికారులు నిబద్ధత, బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు సకాలంలో బిల్లులు అందేలా.. సచివాలయ బిల్డింగులు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల పంటలను ఈ- క్రాపింగ్ నమోదు తప్పక చేయించాలన్నారు. సమా వేశంలో.. డ్వామా, డిఆర్డీఏ, ల్యాండ్ సర్వే, హౌసింగ్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సంక్షేమ, సర్వే, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# దళిత కుటుంబానికి న్యాయం చేయాలి: డిహెచ్‌పిఎస్

చిన్నమండెం, మే 11ప్రభాతవార్త:



ప్రభుత్వ భూమిని సాగు చేసు కుంటున్న దళిత కుటుంబంపై, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపా లని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట బాధిత కుటుం బ సభ్యులతో కలిసి దళిత హక్కుల పోరాట సమితి గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనం తరం ఆందోళన కారుల వద్దకు వచ్చిన తహశీల్దార్‌కు డిహెచ్ పిఎస్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించి దళిత కుటుంబంపై ఫారెస్ట్ అధికారుల ధౌర్జన్యాన్ని ఆపేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత కుటుంబానికి న్యా యం చేయని పక్షంలో డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడుతామని తహశీల్దార్ హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పండ రయ్య, రెడ్డిసుధాకర్, నాయకులు బాబు, రెడ్డిప్రసాద్, నరసింహులు, పెద్ద పాలేటి, సాయితో పాటు బాధిత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# కొత్తమాదవరంలో సమ్మర్ క్యాంపు

ఒంటిమిట్టమే 11ప్రబాతవార్త:




మండలంలోని కొత్త మాదవరంలోని గ్రందాల యంలో సమ్మర్ క్యాం పు నిర్వహించారు. గురు వారం సుమారు 30 మంది పిల్లలు సమ్మర్ క్యా ంపుకు విచ్చేశారు. పిల్లలకు మొద టగా పుస్తక పఠనం చేయిం చారు. ఉపాధ్యాయుడు శివారెడ్డి దేశ భక్తి గేయాలను పలికించారు. తెలుగులో వాక్యదోషాలు లేకుండా చదివించారు. పిల్ల లు నీతి కథలు, మ్యూజికల్ చైర ్స కబాడీ ఆటలు ఆడించారు. కార్యక్రమంలో ఆదికారి సుదాకర్, పిల్లలు పాల్గొన్నరు.

# పట్టించుకునే వారెవరు?

చాపాడు మే 11, ప్రభాతవార్త



మండల పరిధిలోని సోమాపురం గ్రామంలో నాలుగు రోజుల నుండి మంచినీటి బోరు మరమ్మతులకు గురి కావడంతో పట్టించుకుండే నాధుడే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ , మంచినీటి బోరు మర మ్మతులకు గురికావడంతో నీటి ఎద్దడి ఏర్పడింది అసలే వేసవికాలం ఆపై నాలుగు రోజుల నుండి త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మంచినీటి బోరు మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# 17వ తేదీ నుంచి మూడు రోజులపాటు టూర్

పీలేరు, మే 11 ప్రభాతవార్తః

స్థానిక ఆర్టీసీ డిపో మేనేజరు బండ్లకుమార్ గారు 17 వతేదీ పీలేరు నుంచి ఊటి, మున్నారు. కొడైకెనాల్‌కు మూడురోజులు పాటు టూర్ నిర్వహించారు. రాను పోను టిక్కెట్ ధర రూ.3వేలు ఆసక్తిగల వారు త్వరగా సీట్లు బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. 17,18,19 తేదీలలో ఈటూర్ ఉంటుందని ఎవ్వరి ఖర్చులు వారివే.. ఊటి యందు టాయ్ ట్రైన్ జర్నీ యందు టిక్కెట్లు ఖర్చులు వారికే బొటానికల్ పార్కు మొదలగునవి చూసుకుని మున్నార్‌కు వెల్లడం అక్కడ బోటింగ్ పాయింటు ఉంటుంది. తరువాత కొడైకెనాల్‌కి వెల్లడం అక్కడ చూడ వలసిన ప్రాంతాలు చూసుకుని తిరుగు ప్రయాణం పీలేరు వస్తుందని తెలిపారు.

# సీసీ పుటేజ్ ద్వారా గంటలోనే చైన్‌స్నాచర్ అరెస్ట్

– పోలీసులకు అభినందనలు

ఓబులవారిపల్లె, మే 11, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన ఓబులవారి పల్లెలో ఓ చైన్‌స్నాచర్ బ్యాంక్‌కు వచ్చి నగదు తీసుకెళ్తున్న ఓ వృద్ధురాలి మెడలో నుంచి గొలుసును లాక్కెళ్లడంతో పోలీసులు బ్యాంక్ వద్ద నుంచి దారి మార్గంలో మేనే జరుకు విషయం తెలిపి వెంటనే సీసీ ఫుటేజీ ఆధారంగా చైన్ స్నాచర్ దృశ్యాన్ని గుర్తించి వెంటనే ఓబఉలవారి పల్లె ఎస్సై తమ సిబ్బందిని అప్రమత్తం చేసి చైన్‌స్నాచర్ ఎక్కడికి వెళ్లాడు, ఎలా ఉంటాడు, ఓబులవారిపల్లె మండలంలోని పలు ప్రాంతాలకు ఫొటోలు పంపడంతో గంట వ్యవధిలోని చైన్‌స్నాచర్‌ను అదుపులోకి తీసుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. పోలీసులు ఇలాంటి మంచి పనులు చేసే పోలీసులకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ఇటీవల ఓ మారు మూల గ్రామానికి చెందిన ఓ మహిళ మెడలో కూడా ఇదే వ్యక్తి చైన్ చోరీ చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఏది ఏమైనా మానవత్వం మంట గలుస్తోందనే పదాలకు ఈ దొంగ నిలువెత్తు నిదర్శనమని చెప్పవచ్చు. ఇలాంటి ఘటనలు చేయడం సిగ్గు చేటని పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించి పునరావృతం కాకుండా చూడాలని బాధితులు వేడుకుంటున్నారు. పోలీసులు వివరాలను గోప్యం ఉంచారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వికలాంగులకు, దివ్యాంగులకు ఫిజియోథెరపీ సేవలు ఆగినట్లేనా..?

ఓబులవారిపల్లె, మే 11, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వికలాంగుల ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకొని ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సేవలు కొన్ని నెలలుగా ఆగిపోయాయి. వైద్యులు మాత్రం కొన్ని శాఖలకు చెందిన వైద్యం కొనసాగిస్తూ ఫిజియోథెరపీ వైద్యులకు మాత్రం వేతనాలు ఇవ్వ కుండా ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని వైద్యులు ఆరోపిస్తున్నారు. ప్రాథమిక అవసర మైన ఫిజియోథెరఫీ సేవలు జులై వరకు ఆపాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. టెర్మినేషన్ రీఎంగేజ్ ఆదేశాలలో తిలోద కాలు ఇచ్చారు. ప్రభుత్వం నిధులు లేవని అధికారులు నేరుగా చెబుతున్నారు. సమగ్ర శిక్ష పథంలో పని చేసే ఉద్యోగులందరికీ రీఎంగేజ్ ఆదేశాలు ఫిజియోథెర పిస్టులకు మాత్రమే వస్తుందని ఎంగేజ్ ఆదేశాలు చేసినట్లు విమర్శలున్నాయి. సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫిజియోథెరపిస్టు లకు రీఎంగేజ్ ఆదేశాలు ఫిజియోథెరపీ సేవలను అనుమతించని జిల్లా సమగ్ర శిక్ష పథం అధికారులు సమగ్ర శిక్షా పథం అన్నమయ్య జిల్లాలో పని చేసే ఫిజి యోథెరపిస్టులకు మాత్రమే అందని మార్చి నెల జీతాలు అర్థిస్తే నిధులు లేవని అధికారులు చెప్ప డం సమంజసం కాదంటున్నారు. ఏది ఏమైనా స్వయానా జిల్లా కలెక్టరే వేత నాలు అందించేది లేదని సంబంధిత అధికారులు చెప్పడంతో ఫిజియోథెరపీ వైదుఌలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సమాచారం కోసం ప్రయ త్నించగా ఆయన ఫోన్ స్పందించలేదు. వికలాంగులు, తల్లిదండ్రులు ఫిజియో థెరపీ సేవలు కొనసాగించాలని కలెక్టర్‌ను కోరుతున్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం ఆశిద్దాం

డాక్టర్ చంద్రశేఖర్ నాయక్



పీలేరు, మే 11 ప్రభాతవార్తః

సమాజ సంక్షేమం దష్ట్యా ప్రతి ఒక్కరు ఎయిడ్స్ నిర్మూలనకు బాధ్య త తీసుకోవాలని డాక్టర్ చంద్ర శేఖర్ నాయక్ తెలియజేశారు. గురు వారం తలపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పీలేరు మండల మహిళా సంఘ మిత్రులకు ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దాం ఆంశంపై డాక్టర్ చంద్ర శేఖర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లా డుతూ ఎయిడ్ ్స గురించి ఆందోళన వద్దని, నిర్మూలనకు మెరుగైన అవగాహన అవసం ్మని తెలిపారు. నేడు యువత ఎయిడ్స్ వ్యాధి బారిన పడి బాధపడడం ఆందో ళన కలిగించే విషయం, మహమ్మారి నుంచి రక్షించుకోవడంలో భాగంగా ఎలా వస్తుంది, ఎలా రాదు అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్త పరీక్ష ద్వారా హెచ్ఐవి నిర్ధారించుకుని వ్యాధి నిరోదక శక్తి నిర్వీర్యం కాకుండా మెరు గైన జీవనం కోసం దగ్గరలోని ప్రభుత్వ వైద్యాధికారితో ఉచిత చికిత్స సల హాలు పొందాలని డాక్టర్ తెలిపారు. కార ్యక్రమంలో కొండయ్య, కష్ణయ్య విజయ కుమారి, ఆయేషా, వెంకటరత్నం, ఆశకార్యకర్తలు వీఓ లీడర్లు పాల్గొన్నారు.

# దేశంలో అత్యున్నత విద్యాసంస్థగా తీర్చిదిద్దుతా

వైవీయూ ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య చింత సుధాకర్

వైవీయూ మే 11, ప్రభాతవార్త



యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని అనతి కాలంలోనే దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థగా తీర్చిదిద్దుతానని యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ స్పష్టం చేశారు. యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి గా ఆచార్య చింత సుధాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 9.5 గంటలకు తన కుటుంబ సభ్యులతో విశ్వవిద్యాలయానికి చేరుకున్న నూతన ఉపకుల పతికి విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య వైపి వెంకట సుబ్బయ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పూజా కార్యక్రమం అనంతరం ఉదయం 10 గంటలకు ఫైళ్ళపై సంతకం చేసి బాధ్యతలను స్వీకరించారు. ప్రొద్దుటూరు వై వి యు ఇంజనీ రింగ్ కళాశాల ప్రధాన ఆచార్యులు నాగరాజు, డీన్ రమణయ్య, ఆచార్యులు నూతన ఉపకులపతికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ఉప కుల పతి ఆచార్య చింత సుధాకర్ మాట్లాడుతూ ఒక అకడమీషియన్ కు యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతను అప్పజెప్పిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రా రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఇది వరకు భాధ్యఉపకులపతిగా పని చేసిన ఆచార్య జింక రంగ జనార్ధన్ ఫోన్ ద్వారా నూతన ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఉపకులపతులు, ఆచార్యులు, ఉన్నత విద్యా మండలి అధికారులు, డిగ్రీ, పీజీ కళాశాలల యాజూన్యం అభినందనలు తెలిపారు.

# బ్రాహ్మణ, ఆర్యవైశ్య సంఘం స్మశాన వాటికకు మౌలిక వసతులు కల్పించాలి

పీలేరు, మే ప్రభాతవార్తః



కలికిరి మండలం కలికిరి గ్రామం బ్రాహ్మణ, ఆర్యవైశ్య సంఘం స్మశాన వాటిక నిర్మాణానికి సంబంధించి కావాల్సి న మౌలిక సదుపాయాలు కోసం ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి దష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పం దిస్తూ వారు ముందస్తుగా బోరు సర్వీసు మంజూరు చేయడం జరిగింది. గురు వారం బోరు వేయడం జరిగింది. కలికిరి మెయిన్ బజార్ వార్డు సభ్యులు వేషాల అజయ్‌కుమార్ ప్రత్యేక చొరవ చూపించి స్మశాన వాటిక నిర్మాణానికి తోడ్పడ్డారు. దీనిపై బ్రాహ్మణ, ఆర్యవైశ్య సంఘం ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో సంఘం సభ్యులు అజయ్‌కుమార్, సచివాలయ కన్వీనర్ రెడ్డెప్ప చింతల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రలో ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, మే 11, ప్రభాతవార్త:



నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా గ్రామంలో పాద యాత్ర లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్య లు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ప్రొద్దుటూరు నియో జక వర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో యువగళం పాదయాత్రపై శ్రీనివాసరెడ్డి, రాంగోపాల్‌రెడ్డితో నారా లోకేష్ చర్చించారన్నారు. త్వరలో కడప జిల్లాలో ప్రారంభం కానున్న పాదయాత్రపై రూటు మ్యాప్ గురించి చర్చించారు.

# సచివాలయాన్ని తనిఖీచేసిన జడ్పిటిసి

రామసముద్రం, మే 11 ప్రభాతవార్త :



మండలంలోని ఆర్‌నడింపల్లి పంచా యతీ సచివావాలయాన్ని జడ్పిటిసి సిహెచ్. రామచంద్రారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది, వాలం టీర్ల పనితీరును మెరుగు పరుచుకోవాలని, సచివాలయ సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని, అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారు ఎవరైనా ఉంటే సచివాలయంలో నమోదు చేసుకుంటే సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ సోమశేఖర్, సిహెచ్ మంజునాథ్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# దౌర్జన్యం చేసినవారిపై కేసు నమోదు

కలకడ,మే 11 ప్రభాతవార్తః

మండల పోలీసు స్టేషన్‌లో ఎస్సై తిప్పేస్వామి మాట్లాడుతూ గుర్రంకొండ మ ండలం నడిమిఖండ్రిగ, మజరగరికుంట పల్లె గ్రామంలో నివాసం ఉన్న దేరంగుల నరేంద్ర, పీలేరు మండలం పెద్దరెడ్డిగారిపల్లె, దొడ్డిపల్లెలో నివాసం ఉన్న ఖమ్మం అనిల్‌కుమార్‌రెడ్డి వద్ద డ్రైవరుగా పనిచేస్తు రూ.లక్షాముప్పైవేలు అప్పుగా తీసుకున్నాడు. నరేంద్ర అన్న కంభం సునీల్‌కుమార్‌రెడ్డికి ఇవ్వవలసిన డబ్బులను ఇవ్వకుండా అతని వద్ద డ్రైవరు పని నిలిపివేశాడని ఖమ్మం అనిల్‌కుమార్‌రెడ్డికి నరేంద్ర ఇవ్వవలసిన డబ్బులను అడగడానికి అనిల్‌కుమార్ రెడ్డితో పాటు సునిల్‌కుమార్‌రెడ్డి ఇద్దరు కలిసి కారులో వెళ్లి కలకడ మండలంలోని కదిరాయ చెరువు వడ్డేపల్లె వద్ద నరేంద్ర జేసీబీతో పనులు చేస్తూ ఉండగా 10వ తేదీ అనిల్‌కుమార్‌రెడ్డి నరేంద్రాను నువ్వు నాకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వాలని అడుగగా నీకు నేను డబ్బులు ఇవ్వను నీవు ఎక్కడైనా చెప్పుకో అని నరేంద్ర అన్నాడని అంతేకాకుండా నరేంద్ర సోదరుడు నాగార్జున తన బంధువులు వెంకటరమణ, బలరాములు, కలిసి అనిల్, సునీల్ కుమార్‌రెడ్డిలపై దాడిచేసి కొట్టి గాయపరిచారని కలకడ పోలీసు స్టేషన్లఓ ఫిర్యాదు చేయగా అతని ఫిర్యాదు మేరకు నాగేంద్ర, నాగార్జున, వెంకటరమణ, బలరాంలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జీతాలు అందక 104 ఉద్యోగుల ఆకలికేకలు

కలికిరి, మే 11, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో 104 వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగస్థులకు ప్రభుత్వం జీతాలు సకాలంలో అందించకపోవడంతో వారు ఆకలి కేకలతో అలమటిస్తున్నారు. అసలే చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకుం టున్న సిబ్బందికి ప్రతి నెలా ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఫిబ్రవరి నెలకు సంబంధించి జీతం విడుదల చేసిందని మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించిన వేతనాలు ప్రభుత్వం మంజూరు చేయలేదని సిబ్బంది పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్య శాఖలో 104 సిబ్బంది పాల్గొని వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. ఇలా ప్రభుత్వ కార్యక్రమాలన్నిం టిని ముందుండి నడిపిస్తున్న సిబ్బందికి సకాలంలో జీతాలు మంజూరు చేయక పోవడం బాధాకరం. ఇకనైనా ప్రభుత్వం స్పందించి 104 సిబ్బందికి రావాల్సి న ఏప్రిల్, మే నెలకు సంబంధించి జీతాలు మంజూరు చేసి వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న వాటిని కూడా పరిష్కరించాలని 104 సిబ్బంది ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గుండాలపల్లె గంగజాతరలో బత్యాల, పంతగాని

ఊరేగింపుగా గ్రామస్థులు నీరాజనాలు



రైల్వేకోడూరు రూరల్, మే 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని గుండాలపల్లె గ్రామంలో గురువారం గంగజాతరను పురస్కరించుకొని గుండాలపల్లె గ్రామస్థులు రాజంపేట తెలుగుదేశంపార్టీ నాయకులు బత్యాల చెంగల్‌రాయుడును, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్‌ను ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర ్భంగా ఆలయ కమిటి సభ్యులు రోడ్డు నుండి గంగమ్మ దేవాలయం వరకు పూలమాలలతో, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికి అనంతరం గంగమ్మకు ఈ ఇరువురు నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతం గ్రామస్థులు చెంగల్‌రాయుడును, పంతగానిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటున్న ప్రాజెక్టు పార్కు

-ఎగువనప్రాజెక్టు ,దిగువన గండిమడుగు మహా పుణ్యక్షేత్రం, మద్యలో ఆహ్లాదకరమైన పార్కు



మండల కేంద్రానికి 2కి.మీ దూరంలోని వెలిగల్లు ప్రాజెక్టు పార్కు ప్రసిద్ధిపర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోనేందుకు ముందస్తు అడుగులు వేస్తోంది. కడప,అనంతపురం, చిత్తూరు జిల్లాల సరిహద్దు కూడలిలో పవిత్ర పాపాఘ్ని నదిపై రెండు కొండల మధ్య నిర్మించిన వెలిగల్లు ప్రాజెక్టు చూపరులను కనువిందు చేస్తోంది. పూర్వకాలం నుంచి ఎంతో ప్రాసత్యం కలిగిన శ్రీ గండి మడుగు ఉమామహేశ్వరాలయం చరిత్ర చాలా అపూర్వమైంది. రెండు కొండల మధ్య సెల ఏరులా ప్రవహిస్తున్న పాపాఘ్ని నదిలో సహజసిద్ధంగా ఏర్పడిన గండి మడుగు (నీటిమడుగు) గండి మడుగుకు తూర్పు నదీతీరాన వెలసిన శ్రీఉమామహేశ్వరాలయం కోరిన భక్తులకు కొంగు బంగారంలా విరాజిల్లుతోంది. అగస్త్యమహాముని దక్షిణభారత దేశ సందర్శనార్థం వెళుతూ పాపాఘ్ని నదిలోని గండి మడుగులో స్నానమాచరించి నదిలో మహాత్తును గుర్తించి మహర్షి స్వయంగా శివలింగస్వరూపాన్ని నెలకొల్పినట్లు పురాణ చరిత్రలు తెలియజేస్తున్నాయి. ఆలయానికి ఎగువ భాగాన గండిమడుగు నుంచి చిత్తూరు జిల్లా తంబళ్ళపల్లె మండలంలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం వరకు గుహ ఉన్నట్లు నేటికి ఆనవాళ్ళు స్పష్టంగా ఉన్నాయి. తపస్సు శక్తి సంపన్నులైన మహర్షులు ఈగుహలో తపమాచరించి పాపాఘ్నినదిలో పవిత్ర స్నానాలు ఆచరించి శ్రీ ఉమామహేశ్వరున్ని సేవించి, పూజించి దర్శించి ఈ గుహ ద్వారా మల్లయ్య కొండలో వెలసిన శ్రీ మల్లికార్జునుని దర్శించేవారని చరిత్ర చెబుతోంది. గండి మడుగులో శ్రీఉమామహేశ్వరాలయంతోపాటు పాగేటి గంగమ్మ, అక్కదేవతలు, బండెన్నలతోపాటు నూటొక్క సర్వదేవతలు నెలవుగా ప్రతీతి కలదు. గండి మడుగులో స్నానమాచరించి శ్రీ ఉమామహేశ్వరున్ని సేవించడం ద్వారా సకల పాపాలు తొలగి శుభం కలుగుతుంది. పూర్వం ఎవ్వరూ దిక్కులేని వృద్ధ అంధ దంపతులు జీవనాధారం లేక పాపాఘ్ని నదిలోని గండిమడుగులో పడి మరణించాలని నదిలో మునిగారు. అయితే వారు మృత్యువాతకు గురికాకుండా వారు సజీవంగా కళ్ళు దేదివ్యమానంగా జిగేళ్ళు మంటూ వెలుగు రావడం జరిగింది. వృద్ధ అంధదంపతులు పాపాఘ్ని నదిలో మునగడంతో కళ్ళు రావడంతోపాటు వృద్ధులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారడంతో వృద్ధులు గండిమడుగులోనే ఉండి శ్రీ ఉమామహేశ్వరున్ని సేవిస్తూ పరమపదాన్ని పొందినట్లు తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో గాలివీడుకు చెందిన ముస్లీం చాలకుడు శ్రీ ఉమామహేశ్వర శివలింగ స్వరూపునికి అపవిత్రం కలిగించడంతో ఆ బాలకుడు నందీశ్వరుని తరహాలో వ్యహరిస్తూ ఆకులు, అలుములు , పచ్చిగడ్డి మేస్తూ శ్రీ స్వామివారి చెంతనే తిరుగాడినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. అంతటి మహిన్విత స్థలమైన పాపాఘ్ని నదికి వెలిగల్లు ప్రాజెక్టు నిర్మించడం ప్రాజెక్టు దిగువ భాగాన రెండు కొండల మధ్య ఆహ్లాదకరమైన సుందరమైన పార్కు ఏర్పాటు చేయడంతో నిత్యం సందర్శకుల సంఖ్య పెరుగుతోంది.



# జగనన్నని నిలదీద్దాం అని పెట్టి ఉంటే బాగుండేది

టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వేణు

నందలూరు, మే 11 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం అని కాకుండా జగనన్నను నిలదీద్దాం అని పెట్టి ఉంటే బాగుండు అని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్ అన్నారు. గురువారం నందలూరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం జగనన్నకు చెబుదాం అనే పదం కాకుండా జగనన్నను నిలదీద్దాం అని పెట్టి ఉంటే బాగుంటుందన్నారు. ఎందుకంటే రాష్ట్రంలోని విద్యార్థులు కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నిలదీయాలని అనుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల విద్యార్థులను దగా చేసింది జగన్‌మోహన్‌రెడ్డి కాదా అన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎసిటి, బిసి, మైనారిటి విద్యార్థులకు 77వ జీఓ తీసుకొచ్చి పిజి విద్యను దూరం చేసింది జగన్‌మోహన్‌రెడ్డి కాదా అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని తీసేసి కార్పొరేట్ స్థాయి విద్యను ఎస్‌సి విద్యార్థులకు దూరం చేసింది జగన్‌మోహన్‌రెడ్డి కాదా అన్నారు. డిగ్రీ విద్యార్థులకు 30 శాతం మంది విద్యార్థులకు దూరం చేసింది జగన్‌మోహన్‌రెడ్డి కాదా అని అన్నారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో విద్యార్థులను చదువుకు దూరం చేసింది జగన్‌మోహన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. అమ్మఒడి తీసేసింది జగన్‌మోహన్‌రెడ్డి కాదా అని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తీసేసింది జగన్‌మోహన్‌రెడ్డి కాదా అని అన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటను మరిచింది జగన్‌మోహన్‌రెడ్డి కాదా అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కార్పొరేషన్లను నీరుకార్చింది జగన్‌మోహన్‌రెడ్డి కాదా అన్నారు. ఇన్ని తప్పులు జగన్‌మోహన్‌రెడ్డి చేసి జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం పెట్టడమే పెద్ద హాస్యాస్పందంగా ఉందన్నారు. స్పందన కార్యక్రమాన్ని తీసుకువచ్చి ఏదో కొత్త పథకం తీసుకొచ్చినట్లు కేవలం డబ్బులు కాజేయడానికే ఈ పథకం తీసుకొచ్చారని, దీనివల్ల రాష్ట్రంలో ఒక్క ప్రజానీకానికి కూడా లబ్ధి చేకూరదన్నారు. గతంలో చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు డయల్ యువర్ సిఎం అనే కార్యక్రమం ద్వారా ప్రతి సోమవారం దూరదర్శన్ ద్వారా రాష్ట్రంలో ప్రజలతో నేరుగా మాట్లాడిన ఘనత నారా చంద్రబాబునాయుడుదే అన్నారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో జగనన్న ఫోన్లో మాట్లాడుతున్నాడా లేదు కదా స్పందన మాదిరినే కాల్‌సెంటర్ ఏర్పాటు చేసి ఏదో కాల్ రికార్డు చేస్తున్నట్లు చేస్తున్నారు తప్ప లాభం లేదన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా జగనన్నని వెల్లగొడుదాం రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయించుకున్నారన్నారు. ఈ సమావేశంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ ం అదికార ్రతినిధి మొగలి కాలవ శివ, నాయకులు సబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడుకు పిలుపు..

కడప వైద్యవిభాగం, మే 11, ప్రభాతవార్త:



కువైట్ ఎన్నారై పిలుపు మేరకు శుక్రవారం జరుగుతున్న మినీ మహానాడుకు ముఖ్య అతిథిగా తెదేపా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు పాల్గొంటున్నారు. కడప నుంచి బయలుదేరు సందర్భంగా ఆయనను ఆయన నివాసంలో సన్మానించి క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని కడప నియోజకవర్గం సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప తెలుగు యువత అధ్యక్షులు నగర వెంకటేష్ యాదవ్, 47వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు ఉక్కాయపల్లి రాజు యాదవ్, 5వ డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశంకర్, మాజీ జిల్లా మైనార్టీ అధ్యక్షురాలు మాలాన్‌బీ, మాసాపేట ఇఫ్రాన్, తెదేపా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి పాల్గొన్నారు.

## రక్తదానం.. ప్రాణ దానంతో సమానం

### – మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

జమ్మలమడుగు, మే 11, ప్రభాతవార్త:



స్థానిక జమ్మలమడుగు, క్యాంబెల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగమ్మ భాయ్ (70)కి ఏ పాజిటీవ్ రక్తం అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావును సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యుడు భానుచందర్ ఏ పాజిటీవ్ రక్తాన్ని దానం చేయించారు. కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. రక్తదాత భానుచందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం తగదు

### మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు మే 11, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా నంద్యాల వరద రాజులు రెడ్డి 25 ఏళ్ల పాటు సాగించిన పాలనలో జరగని అభివృద్ధి ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం వరదకు తగదని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయ చైర్ పర్సన్ చాంబర్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డిని పెద్దాయన అని సంబోధిస్తూ విమర్శలు చేసే ముందు నిజాలు తెలుసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో అవినీతి ఆరోపణలు చేయడంపై ఆయన ఘాటుగా స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర రోడ్ల విస్తరణ పోల్ లైటింగ్ పై చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. మైదుకూరు రోడ్డులో ఏర్పాటు చేసిన బటర్ఫ్లై లైటింగ్ ధర 90 వేలు కాగా ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఏర్పాటుచేసిన పోల్ లైట్ ధర 65 వేలకే ఏర్పాటుచేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్దా మన్నారు. దీనివల్ల మున్సిపాలిటీ మేలు జరిగిందా లేదా అని ప్రశ్నించారు. శివాలయం కూడలిలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణం పై వరద చేసిన ఆరోపణలు ఆయన చాదస్తానికి నిదర్శనం అన్నారు. కుందూ పెన్నా వరద కాలువ కై తవ్విన మట్టిని, టీబి కాంప్లెక్స్ నిర్మాణ సమయంలో తవ్విన మట్టిని ఎక్కడ డంపు చేశారో స్పష్టం చేయాలని వరదను నిలదీశారు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే నిర్మాణపు పనులను చేపట్టాల్సిందిగా వరదకు సవాల్ విసిరారు. డాక్టర్ వైయస్సార్ పాలనలో మున్సిపల్ అభివృద్ధికి 350 కోట్లు నిధులు కేటాయిస్తే చేతకాక వెనక్కు పంపిన ఘనత వరదకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. 82 ఏళ్ల వయసులో చాదస్తం పెరిగి ప్రొద్దుటూరులో జరుగు తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక వరద చేస్తున్న విమర్శలను ఆయన కొట్టి పారేశారు. ఇప్పటికైనా ఇతరులు చెప్పిన మాటలు వినకుండా నిజానిజాలు తెలుసుకుని సద్విమర్శలు చేయాలని వరదకు సూచించారు. సమావేశంలో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## విద్యార్థిని గంగాసాయికి లాప్‌టాప్ వితరణ

ప్రొద్దుటూరు మే 11, ప్రభాతవార్త



వలసాని స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు తల్లి సేవా సమితిల సహకారంతో గుండు బోయిన విజయకుమార్ బిల్లా రమేష్ యాదవ్ నాగినేని రమణ య్య నూతేటి శంకరయ్య యాదవ్ లు కువైట్ నుండి పంపిన డెల్ ల్యాప్ టాప్ ను బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న బలపనూరు గ్రామానికి చెందిన గంగా సాయికి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ చేతుల మీదుగా గురువారం ఆయన కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కువైట్ కి వెళ్లి కష్టపడి పని చేసిన డబ్బులో కొంత భాగం సేవా కార్య క్రమాలకు ఉపయోగించాలనే ఆలోచన అభినందనీయమన్నారు. స్థానిక స్వ చ్ఛంద సంస్థల ద్వారా విద్యార్థినికి తన చేతుల మీదుగా లాప్టాప్ అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి, శూలం ప్రసాద్, ఆర్వీఎస్ ప్రసాద్, కల్లూరు ప్రసాదరెడ్డి, నీలపాల రాముడు, బద్వేలు వాసు, చిలకల కృష్ణారెడ్డి, శూలం బాలరాజు, రాగం శ్రీధర్, ప్రశాంత్, రవి యాదవ్, బాలాజీ, మహేష్ యాదవ్, సుబ్బు పాల్గొన్నారు.

## మహనీయులే అందరికీ అదర్శం

ప్రొద్దుటూరు మే 11, ప్రభాతవార్త



పౌర గ్రంథాలయ శాఖ వారి ఆదేశాల మేరకు రామేశ్వరం బాల బాలి కల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంత పేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపునకు విశ్రాంత తెలుగుపండితులు యం. భాస్కర్ రాజ గురువారం విద్యార్థులతో రాజారామమోహన్ రాయ్, కందుకూరు వీరేశలింగం స్త్రీ విద్యను ప్రోత్సహిం చిన మహనీయుల ఉన్నత లక్ష్యం అందరి ధ్యేయం అన్నారు. హరి శ్చంద్ర నాటకం వల్ల గాంధీ బాపూజిగా మన దేశ స్వరాజ్యం సాధించారు. పట్టుదల, శ్రమ ప్రతి విద్యార్థికి అవసరం అని మనం ఎదగడానికి కీర్తికిరీటం అందు కోవ డానికి పట్టుదల శ్రమ ఉండాలి. ఉన్నత ధ్యేయంతో విజ్ఞానం సాధించి వేసవి శిబిరమును విజయ వంతం చేయాలని తెలిపారు. వేసవి శిబిరం విజయ వంతం చేసినప్పుడే మన ఆశయం నెరవేరుతుందని విద్యార్థులకు తెలియ జేశారు. అనంతరం జిరాఫీ కోజ్ అరవింద్, తేజస్ జిరాఫీచెన్ ఆట శిక్షణ ఇచ్చారు. శ్రావణి. వెంకట సుబ్బమ్మ యోగా టీచర్లు యోగా తరగతి నిర్వహిం చారు. కార్యక్రమంలో కధారచయిత చదువులబాబు రెహ్మాన్ ఖాన్ శారద విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాసాబీబి గంధం మహోత్సవం

పెద్దమండ్యం మే 11 ప్రభాతవార్త



మండలంలోని కుషావతీనదీ తీరానవెలసిన మాసాబీబిదర్గా ఉరుసే షరీఫ్ గంధం మహోత్స వంను గురువారంఘనంగా నిర్వహించారు. గందంను పూల మాలలతో అలంకరించి భళ్ళారిడ్రమ్స్, ఫకీర్ల రాకీబ్‌లతో, బాణాసంచా పేళుళ్ళ మద్య పూలతో అలంకరించి గంధంను ఊరేగింపు గావించారు.కడపగురువులు మహమ్మద్ ఆరిఫుల్లాహుస్సేని ఆద్వర్యంలో గందం చదివింపులు గావించారు. భక్తులు వేల సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి చదివింపులు గావించి మొక్కుబడులు తీర్చు కున్నారు. కాకినాడ నల్లమందు ప్రజలను ఆకట్టుకుంది. సర్పంచ్‌బాషా గురువారం రాత్రి గ్రామంలోని అందరికి ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. శుక్రవారంరోజు గానకచ్చేరి(ఖవ్వాలి) రసవత్తరంగా ఉంటుందని నిర్వహకులు తెలిపారు. భక్తులు ప్రజలు విశ్వేషంగా పాల్గొని ఉరుసు ఉత్స వాలను తిలకించాలని కోరారు. శుక్రవారం గ్రామంలోని అందరికి మాజీఎంపిటీసీ మహబూబ్‌బాషా ఉచిత భోజనాలను ఏర్పాటు చేశారు. ఈఅవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## పశుగ్రాసం కోసం పాడి రైతుల ఇక్కట్లు

తంబళ్లపల్లె, మే 11, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని పాడి రైతులు పశుగ్రాసం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తంబల్లపల్లె మండలంలో సుమారు పది వేలకు పైగా పాడి ఆవులు, దూడలు, దేశీయ పశువులు, గేదెలు ఉన్నాయి. ఖరీఫ్ సీజన్ లో రైతులు వేరుశనగ పంట తక్కువగా వేయడంతో పశుగ్రాసం కొరత కనిపిస్తోంది. విధి లేని పరిస్థితుల్లో పాడియావులకు వరి కసువు బయట ప్రాంతాల నుంచి కొని తెచ్చు కోవాల్సి వస్తోంది. వరి గడ్డి ధర అధికంగా ఉండడంతో రైతులు పశుగ్రాసం కొనడానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తున్నారు. ట్రాక్టర్ వరిగడ్డి రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ధర పలుకుతోంది. విధి లేని పరిస్థితుల్లో పాల ఉత్పత్తి కోసం ఎంత ధర అయినా పశుగ్రాసం కొనక తప్పడం లేదు. మరి కొందరు రైతులు ఇతర జిల్లాలకు తరలివెళ్లి పశుగ్రాసం కొని తెచ్చుకుంటున్నారు. గతంలో ప్రభుత్వాలు పశుగ్రాసం, పశువుల దాణా సబ్సిడీతో రైతులకు పంపిణీ చేసేవారు. పశుగ్రాసం ధర అధికంగా ఉండడంతో పాడి రైతులకు పాలలో వచ్చే ఆదాయం పూర్తిగా పశుగ్రాసానికే సరిపోతుండడంతో రైతులు నీళ్ల నములు తున్నారు. ప్రభుత్వం సబ్సిడీతో వరి గడ్డి, పశువుల దాణా పంపిణీ చేస్తే వాటి రైతులకు ఉపశమనం కలుగుతుందని వారు కోరుతున్నారు.

## ముగిసిన పగడాలపల్లె గంగమ్మ తిరునాళ్ల

పెండ్లిమర్రి, మే 11, ప్రభాతవార్త:

మండలంలోని పగడాలపల్లె గ్రామంలో వెలసిన గంగమ్మ అమ్మవారి తిరునాళ్ల ఘనంగా ముగిసింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని వైభవంగా పుర వీధుల్లో ఊరేగించారు. ఆలయం నుంచి పగడాలపల్లె పుర వీధుల్లో డప్పులు, మేళతాళాల నడుమ అమ్మవారిని ఘనంగా మెరవణి నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## రేపు ప్రత్యేక లోక్ అదాలత్

తంబళ్లపల్లె, మే 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె న్యాయస్థానంలో ఈనెల 13న శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ జరుగుతుందని న్యాయస్థాన పరిధిలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు అసిఫా సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో కుటుంబ సమస్యలు, 498 ఐపీఎస్, ఎంసీడీసీ కేసులు రాజీ మార్గంలో పరిష్కారమవుతాయని ఈ చక్కటి అవకాశాన్ని నియోజకవర్గ పరిధిలోని కక్షిదారులు సద్వినియోగం చేసుకొని కేసుల నుంచి విముక్తి పొందాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు తెలిపారు.

## అమరావతిని నాశనం చేయకండి

### – కడప సిటీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య

కడప వైద్యవిభాగం, మే 11, ప్రభాతవార్త:



జగన్‌మోహన్‌రెడ్డి గారు.. మీరు ముఖ్య మంత్రి కాగానే విధ్వంసం అంటే ఎలా ఉంటుంది ప్రజా వేదికతోనే ప్రారం భించారు. అప్పటి నుంచి ప్రతి పక్షాల నోరు నొక్కడం, దాడులు, తప్పుడు కేసులు, చంద్రబాబునాయుడు అమ రావతి రైతులు దగ్గర నుంచి రాష్ట్ర రాజధాని కోసం 36వేల ఎకరాలు సేకరించి అందరికీ మేలు జరిగే విధంగా ప్రణాళికా బద్దంగా ప్రపంచంలోనే అద్భుతమైన రాజధాని నిర్మించి రాష్ట్ర చిత్రపటాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా చేయాలని ఆయన చూశారని కడప సిటీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య అన్నారు. కానీ మీరు అమరావతిని నాశనం చేశారని చేస్తూ ఉన్నారని మండిపడ్డారు.అభివృద్ధి చేసి ఉంటే మీరు ప్రజల మనసులో ఉండేవారని కానీ నేడు మీ విధ్వం స పాలన చూశారని హితవు పలికారు. ఇప్పటికైనా మారండని ఆ రాజదాని రైతుల రాష్ట్ర ప్రజల మనోభావాలను గౌరవించి వారి మన్ననలను పొందాలని కోరుతున్నా నన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెల దస్త గిరి, డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయశేఖర్, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధిపై ఓ ప్రణాళికతో ముందుకెళ్లండి

### – ఎంపీడీవో ఆనంద్‌కుమార్



తంబళ్లపల్లె, మే 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో జరిగే సంక్షే మ, అభివృద్ధి పథకాలపై ఓ ప్రణాళికతో ముందుకెళ్లాలని ఎంపీడీవో ఆనంద్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన ఈవోపీఆర్డీ జవహర్‌బాబుతో కలిసి మండలంలోని అధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలుత మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై శాఖల వారీగా అధికారులనడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేస్తూ అభివృద్ధి పనులలో మరింత వేగం పెంచి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. సచివాలయ పరిధిలోని పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, వాలంటీర్ల సహకారంతో ప్రతి గ్రామానికి జల్లెడ పట్టి సమస్యలను వెతికి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. నవరత్నాలతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచి ఓ వైపు వారిలో చైతన్యం తెచ్చి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారానికి అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు. అధికారులు సైతం విధిగా కార్యాలయాలకు హాజరై గ్రామాల్లో గడప గడపకు పర్యటించాలని సూచించారు. ఈ సమీక్షలో మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా రీసర్వే ప్రక్రియ

### కలెక్టర్ విజయరామరాజు



రాష్ట్ర ప్రభుత్వం చేపడు తున్న భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను.. జిల్లాలో ప్రణాళికా బద్దంగా చేపడుతున్నామని. కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి రాష్ట్ర భూ పరిపాలనా శాఖ కమీషనర్ సాయి ప్రసాద్ సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి..''జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష'' పథకం అమలు, రీ సర్వేలో భాగంగా స్టోన్స్ ప్లాంటేషన్, గ్రౌండ్ టూథింగ్ మొదలైన అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా సీసీఎల్ఏ కమిషనర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. రీసర్వే చేపట్టిన గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. నిర్దేశించిన గడువు లోగా గ్రౌండ్ టుథింగ్ ప్రక్రియను పూర్తి స్థాయిలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరితగతిన రీసర్వేలో అన్ని రకాల ప్రక్రియ లను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ బ్యాట్ పట్టిన డిఎస్‌పి కేశప్ప

మదనపల్లె, మే 11 ప్రభాతవార్త :



నిత్యం వివిధ రకాల పోలీస్ కేసుల చేదింపుల్లో బిజీగా ఉండే మదనపల్లె డిఎస్‌పి కేశప్ప క్రికెట్ బ్యాట్ పట్టి సరదాగా క్రికెట్ ఆడడం జరిగింది. గురువారం పట్ట ణంలోని జీఆర్‌టి స్కూల్ మైదానంలో క్రికెట్ టోర్నమెంటును డిఎస్‌పి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన తొలుత బ్యాటింగ్ చేసి సిక్స్ కొట్టి క్రీడాకారులను ఆశ్చర్యపరిచారు. ఓవర్‌లో వేసిన ఆరు బాల్స్‌కు ఒక సిక్స్, 5 ఫోర్స్ కొట్టి అందరిని ఆశ్చర్యపరచడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించడం పట్ల శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. చెడు వ్యసనాలకు స్వస్థిపలికి క్రీడలపై ఆసక్తి పరచాలన్నారు.

## చౌక దుకాణ డీలర్లతో సమీక్ష సమావేశం

### ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వేటుతప్పదు తహశీల్దార్ దైవరాజన్



రామసముద్రం, మే 11 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని తహ శీ ల్దార్ కార్యాలయంలో చౌకదుకాణ డీలర్లతో తహశీల్దార్ దైవరాజన్ గురు వారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌకదుకాణ డీలర్ల సమకాలంలో డిడిలు చెల్లించి, సకాలంలో రేషన్‌ను సరఫరా చేయాలని సూచించారు. సిఎస్‌డిటి రెడ్డెప్ప మాట్లాడుతూ ప్రజల వద్ద నుంచి చౌకదుకాణ డీలర్లపై ఫిర్యాదులు వస్తే చర్యలు చేపడుతామన్నారు. రేషన్ డీలర్లు మాట్లాడుతూ మాకు అందించే బియ్యం బస్తాల్లో బియ్యం తూకాలు తక్కువుగా వస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, విఆర్‌ఓలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

### ఇద్దరిపై హత్యకేసు నమోదు

మదనపల్లెక్రైం, మే 11 ప్రభాతవార్త:

అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి గురువారం తిరుపతి రుయా లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు ఇద్దిరిపై హత్య కేసు నమోదు చేసినట్లు తాలూకా సిఐ సత్యనారాయణ చెప్పారు. సిఐ కథనం మేరకు. మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీకిచెందిన బాబ్జి(36) 12ఏళ్ళ క్రితం డ్రైవర్స్ కాలనీకి చెందిన యాస్మిన్‌తో వివాహమైంది. వీరికి ముగ్గురు పిల్లులు కలరు. కొంతకాలం కాపురం సజావుగా సాగింది. ఇటీవల మనస్పర్థలు ఏర్పడి విడిపోయారు. ఈ క్రమంలో మతపెద్దలు సమక్షంలో తాత్కాలిక విడాకులు తీసుకొని యాస్మిన్ పిల్లలతో కసలి పుట్టింట్లో ఉంటోంది. ఈనెల 4న బాబ్జి తన బిడ్డలను చూసేందుకు అత్తారింటికి వెళ్ళాడు. విడాకులు తీసుకొన్నా ఎందుకు వచ్చావని యాస్మిన్, ఈమె తల్లి జైమున్సీసాలు కలసి బాబ్జిపై గొడవలు పెట్టుకొన్నారు. గొడవ పెద్దదై పెట్రోల్ పోసి నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాదితున్ని స్థానికులు 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. గురువారం బాబ్జి పరిస్తితి విషమంగా మారడంతో మృతి చెందాడు. ఈ మేరకుయాస్మిన్ ఈమె తల్లి జైమున్నీసాలపై హత్యకేసు నమోదు చేసినట్లు సిఐ చెప్పారు. కాగా త్వరలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామని ఆయన పేర్కొన్నారు.

## అమ్మవారి భూమి ఆక్రమణలపై అధికారులు చర్యలు చేపట్టాలి

లక్కిరెడ్డిపల్లె, మే 11, ప్రభాతవార్త:



అనంతపురం గంగమ్మ తల్లి ఆలయ భూములు దేవాలయం చుట్టూ ఉన్న స్థలాలను ఆక్రమిస్తున్నా అధి కారులు నిర్లక్ష్యం వీడి చుట్టూ ఉన్న స్థలాలు భూములను స్వాధీనం చేసుకొని వారిపై చర్యలు చేపట్టాలని గంగమ్మ తల్లి దేవస్థాన భూముల పరిరక్షణ సమితి కన్వీనర్ కొండూరు వెంకట రామరాజు చెంచర్ల ఆంజ నేయులు విశ్వహిందూ పరిషత్ ఖండ అధ్యక్షులు ఎస్సార్ ఆంజనేయరెడ్డి, పీహెచ్‌ఈ రామాపురం మండల అధ్యక్షుడు ఎం.వి.భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్ద ఎత్తున 9 రోజులుగా లక్కిరెడ్డిపల్లె తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపడు తున్న రిలే నిరాహారదీక్ష గురువారానికి 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ దేవస్థానం చుట్టూ ఉన్న ఎండోమెంట్ భూములు అన్యాక్రాంతం గురించి అధికారులు ఏమాత్రం స్పందిం చకపోవడం చాలా ధారుణమన్నారు. ఎన్ని రోజులైనా భూమి అక్రమణ లను వెలికి తీసేంత వరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామని జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి భూములు వెలికి తీయాలని కోరారు. కార్యక్రమానికి మద్దతుగా టీడీపీ తరుపున మాజీ మార్కెట్ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ కేశవులు, మద్దిరేవుల టీడీపీ నాయకులు దిలీప్‌రాజు, ఆంజనేయులు, అన్నమయ్య జిల్లా బీజేపీ కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి ద్యానం బాలాజీ యాదవ్, సంఘం సభ్యులు తిరుపతి శ్రీరా ములు, ఈశ్వరయ్య, శంకరప్ప, పీవీ రమణ, మురికినాటి ఇంద్రసేన, రవిరెడ్డి పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.

## న్యాయవాదులకు హెల్త్‌కార్డులు

కడప లీగల్, మే 11, ప్రభాతవార్త:

ఏపీ బార్ కౌన్సిల్ న్యాయవాదులకు హెల్త్‌కార్డులు ఇవ్వనుంది. అందుకు న్యాయవాదులు తప్పనిసరిగా సీఓపీ దాఖలు చేసి ఉండాలి. న్యాయవాదులు తమ వంతు కంట్రిబ్యూషన్ 2లక్షల కవరేజ్ కోసం 3వేలు 3లక్షల కవరేజ్ కోసం 4700 రూపాయలు జమ చేయాలి. ఈ హెల్త్ కార్డు పాలసీ ద్వారా రెండు లక్షల రూపాయలు రూ.3లక్షలు న్యాయవాది మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య ఖర్చుల నిమిత్తం చెల్లించెదరు (అందరికి కలిపి 2, 3లక్షలు మాత్రమే) కుటుంబంలో భార్యభర్తలు ఇద్దరూ వారిపై ఆధారపడిన 25 సంవత్సరాల లోపు పిల్లలు అర్హులు. ఎవరైనా న్యాయవాది ప్రమాదవశాత్తు చనిపోతే న్యాయవాదికి మాత్రమే వర్తిస్తుంది. కుటుంబ సభ్యులకు వర్తించదు. అది రూ.10 లక్షలు పరిహారం అందుతుంది. భార్యాభర్తలు ఇద్దరూ న్యాయవాదులు అయితే ఇద్దరూ వారి వ్యక్తిగతంగా పాలసీ తతీసుకోవచ్చు. యునైటెడ్ ఇండియా వారితో టైఅప్ అయిన హాస్పిటల్‌లో నగదు చెల్లించకుండా వైద్యం చేస్తారు. టై అప్ లేని హాస్పిటల్‌లో వైద్యం న్యాయవాదులు నగదు చెల్లించి వైద్యం చేయించుకుంటే 60 రోజుల లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఇన్సూరెన్స్ కంపెనీ వారు డబ్బులు చెల్లిస్తారు. ప్రీమియం చెల్లించడానికి ఈనెల 11 నుంచి జూన్ 10 వరకు లింకు అందుబాటులో ఉంటుంది. ఈ పాలసీ జూన్ 15వ తేదీ నుంచి ఒక సంవత్సరం అమలులో ఉంటుంది. ఇంతకు ముందు హెల్త్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయి. మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు. వివరాలకు మీ బార్ అసోసియేషన్‌లో తెలియజేయాలి. రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా నగదు చెల్లించి పాలసీ తీసుకోవచ్చని బార్ అసోసియేషన్ తెలిపింది.

## ప్రేరణతో ఎస్ఎస్‌సీలో ఉత్తమ ఫలితాలు

### – విద్యార్థులను అభినందించిన నగరపాలక కమిషనర్

కడప ఎడ్యుకేషన్, మే 11, ప్రభాతవార్త:



2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చిన నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ విద్యార్థులను నగరపాలక కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్ అభినందించారు. గురువారం కడప నగరంలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ, ప్రధానోపాధ్యాయులు నాగమణి మర్యాదపూర్వకంగా కలిసి విద్యార్థుల ప్రతిభను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం చివరిలో విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు సంబంధించి నిపుణులైన సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్‌తో ప్రేరణ పుస్తకాన్ని తయారు చేసి నగరపాలక పరిధిలోని ప్రతి పాఠశాల ఎస్ఎస్‌సీ విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు సైతం ప్రేరణ పుస్తకాన్ని చక్కగా సద్వి నియోగం చేసుకొని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ విద్యార్థులు ఉజ్వల 578, దనుష్ 575తో పాటు 500 పైగా మార్కులు 20 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, సీఆర్‌పీ కృష్ణా పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టరు ఫలితాల్లో రాణి రుద్రమదేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు అర్బన్ మే 11, ప్రభాతవార్త



స్థానిక రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు వైవియూ డిగ్రీ మొదటి,మూడవ సెమిస్టరు ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి, యూనివర్శిటీ స్థాయిలో ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ టి. చంద్రశేఖర్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్వీన్ 9.90 (సెకండ్ బయోటెక్ థర్డ్ సెమ్), ప్రవీణా భాయ్ 9.09 (సెకండ్ బయోటెక్ థర్డ్ సెమ్), రోషన్ 9.65 (ఫస్ట్ బయోటెక్ ఫస్ట్ సెమ్ ), ఫిర్ దౌస్ 9.54 (ఫస్ట్ బయోటెక్ ఫస్ట్ సెమ్), కజ్కీయ ఖనం 9.20 ( సెకండ్ ఎంఎస్సీ థర్డ్ సెమ్ ), షబ్ నమ్ 9.11 (సెకండ్ ఎంఎస్సీ థర్డ్ సెమ్), నౌరిన్ తాజ్ 9.11 (సెకండ్ ఎంఎస్సీ థర్డ్ సెమ్), చంద్రకళ 8.23 (ఫస్ట్ బికామ్ ఫస్ట్ సెమ్ ), మహిన్ 8.22 ( ఫస్ట్ బికామ్ ఫస్ట్ సెమ్ ), శ్రీలక్ష్మి 8.63 ( సెకండ్ బికామ్ థర్డ్ సెమ్), ముస్కన్ 8.10 ( సెకండ్ బికామ్ థర్డ్ సెమ్) పాయింట్లు సాధించారని తెలిపారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ తరుణేందు శేఖర్, ఎస్. వెంకటేశ్వర రెడ్డి,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## 21న తీర్థయాత్ర స్పెషల్ బస్సు

మదనపల్లె, మే 11 ప్రభాతవార్త :

వేసవి సెలవులు పురస్కరించుకొని ఈనెల 21న తీర్థయాత్ర స్పెషల్ బస్సు నడుపుతున్నట్లు ఆర్టీసి వన్‌డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. మదనపల్లె నుంచి నందలూరు, ఒంటిమిట్ట, దేవుని కడప, బ్రహ్మంగారి మఠం, శ్రీశైలం, మహానంది, నందవరం, యాగంటి, రవ్వలకొండ, ఆహోబిలంలను సందర్శించవచ్చునన్నారు. 21న ఉదయం డిపో నుంచి బయలుదేరి 22న మదనపల్లెకు చేరుతుందన్నారు. టికెట్టు ధర రూ.2వేలు ఉంటుందన్నారు. వివరాలకు 7382875038, 7382876638 సెల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## వైసిపి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం చెందింది

### బిజెపి రాజంపేట జిల్లా అధ్యక్షులు ఏవి.సుబ్బారెడ్డి

మదనపల్లె, మే 11 ప్రభాతవార్త :

వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని, అసంబద్ధ ఆర్థిక విధానాల కారణంగా రాష్ట్రం దివాలా తీసిందని దీనిని భారతీయ జనతాపార్టీ ఖండిస్తున్నట్లు బిజెపి రాజంపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి అన్నారు. కేంద్రనిధులతో పేదలకు ఇళ్ళ నిర్మాణాం కోసం నిదులు కేటియిస్తే వాటిని పూర్తి చేయకుండా పేదలకు అన్యాయం చేస్తొందని తెలిపారు. అన్ని రకాల వ్యవస్థలను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తొందని తెలిపారు. కేంద్ర ప్రభు త్వం పంచాయితీలకు ఇచ్చే నిదులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ పట్టిస్తొందని చెప్పారు. రాజంపేట పార్లమెంటు స్థాయిలో 12, 13వత తేదీల్లో. నియోజకవర్గ, మండల స్థాయిలో 14, 15, 16 తేదీల్లో బహిరంగసభలు నిర్వహించి ప్రజలు నుంచి ఫిర్యాదులు సేకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత వైసిపి, గతంలో టిడిపి రెండు కుటుంబ పార్టీలేనని, క్రమశిక్షణ లేనటువంటి పార్టీలేనిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు

### గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, మే 11 ప్రభాతవార్త:



రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని 35వ వార్డులోని రాజానగర్ సచివాలయ పరిధిలో చిన్నప్పనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈసందర్భంగా నవ రత్నాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకెళ్ళి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసు కొని పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు అందని వారు ధరఖాస్తు చేసుకుంటే మళ్ళీ మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా రెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు ఎస్‌వి.రమణ, మేస్త్రీ శ్రీనివాసులు, ఆర్‌వి.శివారెడ్డి, రామిశెట్టి శివయ్య, ఎంవి.రమణ, ములకలచెరువు ఆర్‌బికె. ఛైర్మెన్ వెంకటే శ్వరరెడ్డి, నాయకులు బాలగంగాధర్‌రెడ్డి, శీలం రమేష్, దండు రామాంజులు, ఎల్ఐసి సుధాకర్, ఇర్ఫాన్‌ఖాన్, చంద్రశేఖరెడ్డి పాల్గొన్నారు.

## కుంకుమార్చనకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరు



వీరబల్లి, మే 11ప్రభాతవార్త:

మండలంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పాలకొండ వెంకటేశ్వర స్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా కుంకుమార్చన కార్యక్రమంలో గురువారం రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. మొదటగా ఆయనకు విఆర్‌రెడ్డి, వేదం పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రదక్షణం చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు

## రాయచోటి-గున్నికుంట్ల మార్గంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

రాయచోటి, మే 11ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని గున్నికుంట్ల మార్గంలో రింగ్‌రోడ్డు వరకు మున్సిపాలిటీ వారు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లా కేంద్రమైన తర్వాత గున్నికుంట్ల మార్గంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు బంగ్లా ఏర్పాటు చేయడంతోను, రోడ్డు విశాలం చేరడంతోనూ, నూతనంగా వ్యాపారాలు ప్రారంభించడంతోను, ఇదే మార్గంలో అల్తాఫ్ కళ్యాణ మండపం, గవన్నర్ కళ్యాణ మండపం ఉన్నాయని, ఆపైగా మద్యం దుకాణాలు ఉండడంతోను ఈ మార్గం నిత్యం జనసందోహంతోను, అధిక వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుందని తెలిపారు. అయితే వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతోత చీకటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాయచోటి మున్సిపాలిటీ వారు సత్వరం విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బద్వేలు లీగల్, మే 11 ప్రభాతవార్త :

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు కడప జిల్లాలోని అన్ని న్యాయ స్థానాల పరిధిలో ఈ నెల 13వ తారీఖున ఉదయం 10-30 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని, ఇందులో రాజీపడదగిన యావత్తు వ్యాజ్యములను ఇరు పార్టీల అంగీకారంతో సత్వర న్యాయ పరిష్కారం పొంది అధిక వ్యయ ప్రయాసలను త్యజించవలసినదిగాను మరియు న్యాయ స్థానములలో అపరిష్కృతంగా ఉన్న వివిధ వ్యాజ్యముల సంఖ్యను తగ్గించి న్యాయస్థానాల సమయమును వృధా కాకుండా చూడాలని, ఇందులకై ప్రతి ఒక్క న్యాయవాది మరియు పోలీసు ఉన్నతాధికారులు సహితం తమ వంతు పాల్గొని వాది, ప్రతివాదుల మధ్య సఖ్యత కుదిర్చి రాజీ మార్గమున నడుచుకునేందుకు మార్గం సుగమం చేయాలని, ఈ కార్యక్రమ నిర్వహణలో తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలను పాటించాలని, వివాద రహిత సమాజమును ఏర్పరచి భారత న్యాయ వ్యవస్థకు వన్నె తేవాలని బద్వేలు న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్, న్యాయాధికారులు ఒక ప్రకటనలో తెలియజేస్తూ ఈ అవకాశాన్ని యావన్మంది కక్షిదారులు వినియోగించుకోవాలని, ఇందలి తీర్పులు సుప్రీం కోర్టు తీర్పులతో సమానమని, అప్పీళ్ళు కూడా ఉండబోవని తెలియజేశారు.

## కేటాయించిన స్థలాల్లోనే నిర్మాణాలు చేపట్టాలి



పులివెందుల రూరల్, మే 11, ప్రభాతవార్త ః

గృహ నిర్మాణాలకు కేటాయించిన స్థలంలోనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని శ్రీవాసవి కాలనీ, చిన్నకొండారెడ్డి కాలనీల్లో పర్యటించారు. కాలనీలోని ప్రజలు ఇష్టానుసారం ఇళ్లను ముందుకు సాగి నిర్మాణాలు చేపట్టడం కాలువలపై నిర్మాణం చేపట్టడం సరికాదన్నారు. అటువంటి నిర్మాణాలను కచ్చితంగా కూల్చివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, ఇంజినీర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ఉత్పత్తికి ప్రాధాన్యత



పులివెందుల, మే 11, ప్రభాతవార్త ః

ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ఉత్పత్తికి ప్రాధాన్యతలో భాగంగా పులివెందుల ఆహార,విజ్ఞాన శాస్త్ర విద్యార్థులు నిర్వహించిన విదేశీ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. విదేశాల్లో ఆహార ఉత్పత్తుల తయారీలో అనుసరిస్తున్న విధానాల పరిశోధనలో పులివెందుల విద్యార్థులు భాగస్వాములై తమ అనుభవాలను తెలిపారు. పులివెందుల విజ్ఞాన శాస్త్ర విద్యార్థులైన జ్యోతిర్మయి, జాహ్నవి, హైమావతి, అప్సర్, తదితరులు పాల్గొని వివిధ ఆహార ఉత్పత్తుల తయారీ ప్రక్రియలో నూతన పద్ధతులను ఉపయోగించి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తుల తయారీకి అనుసరించాల్సిన విధానాలను పరిశీలించి వాటి అమలుకు ప్రయోగాత్మకంగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. విదేశీ పర్యటన ఎంపికకు సహకరించిన ప్రొఫెసర్లు ఎల్లారెడ్డి, ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ప్రొఫెసర్ బేగ్, ప్రొఫెసర్ ఏడుకొండలు, అరుణ, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## గొల్లపల్లిలో ఇదేమి ఖర్మ కార్యక్రమం



ఒంటిమిట్ట మే 11 ప్రభాతవార్త:

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మండల టిడిపి నాయకులు ఆదేమి ఖర్మ మన రాష్ట్రనికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోయాయన్నారు.ఇంటింటికి వెళ్లి వైకాపా పాలనలో ఎన్ని ఇబ్బందులు పడుతున్నామే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఆద్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, నాయకులుతుమ్మలపెంట ఈశ్వరయ్య, రామసుబ్బయ్య, నరసింహులు, లక్ష్మినరసయ్య, వెంకటసుబ్బయ్య, చింతగింజల సుబ్రమణ్యం,ఎంవిరయణ, వీరాంజనేయరెడ్డి, కిరణ్‌కుమార్‌స్వామి, ఆంజనేయులు, మెదుగుల హరిప్రసాద్, మామిళ్ళ

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



బద్వేలు, మే 11 ప్రభాతవార్త :

పట్టణంలోని సాయి నగర్‌లో వెలసిన షిరిడి సాయి ఆలయంలో సాయి బాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెలవు దినాలు కావడంతో పెద్దలతో పాటు పిల్లలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని సాయి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి గురువారం సాయి బాబా ఆలయంలో జరిగే విశేష పూజల్లో బాబా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమివ్వడమే గాక మంగళ హారతి సమయంలో సాయి నాథుడిని దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతంగా భక్తులు భావిస్తారు. దాదాపు గంట సమయం పాటు మంగళ హారతి నిర్వహించడం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సాయి నాథుని భక్తి గీతాలు ఆలపించడం జరుగుతుంది. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. దీనికి తోడు ప్రతి గురువారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో కొంత మంది భక్తులు ప్రజల సౌకర్యార్థం రుచికరమైన అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆలయ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. అన్నదానం అనేది వారి తరాలకు, ముందున్న తరాలకు కూడా మేలు జరుగుతుందనే నమ్మకంతో ప్రతి ఒక్కరూ అన్నదానం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం వచ్చిందంటే ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుందన్నారు.

## మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు, మే 11, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె గ్రామంలోల సేవాలాల్ నాయక్ మహరాజ్, మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో గురువారం జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం లంబాడి సోదర సోదరీమణులతో ఆటపాటలతో జతకలిశారు. ఈ మేరకు భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలు ఉట్టి పడేలా కోలాటం నిర్వహించిన సున్నపురాళ్లపల్లి గ్రామ ప్రజలకు గురువులకు కోలాట బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సున్నపురాల్లపల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆకేపాటి ఉచిత నేత్రవైద్య శిబిరానికి విశేష స్పందన



రాజంపేట అర్బన్, మే 11 ప్రభాతవార్త

ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్టు రాజంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఆకేపాటి ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి స్వయంగా శిబిరానికి వచ్చిన రోగులతో మాట్లాడి దగ్గరుండి కంటివైద్య నిపుణురాలు డాక్టర్ స్వరూపరాణి కంటి వైద్య పరీక్షలు చేస్తుండగా స్వయంగా పరిశీలించారు. ఎకుక్కువ మంది వృద్ధులు కంటివైద్య శిబిరానికి తరలివచ్చారు. ప్రధానంగా రాజంపేట, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట మండలాలకు చెందినవారు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటివైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం వైద్యశిబిరానికి వచ్చినవారికి అమర్‌నాథ్‌రెడ్డి స్వయంగా భోజనం వడ్డించి త్వరలో కంటి ఆపరేషన్‌లు అవసరమైనవారికి సమాచారం అందించి కడపకు పంపుతామన్నారు. కార్యక్రమంలో ఎపిఒ డాక్టర్ చంద్రశేఖర్, ఆకేపాటి పిహెచ్‌సి డాక్టర్ బ్రహ్మేంద్ర, విశ్రాంత సిహెచ్‌ఒ పిల్లి పిచ్చయ్య, రాజంపేట రోటరీక్లబ్ ప్రతినిధులు ఒ.శివారెడ్డి, నాగమహేశ్‌రెడ్డి, సూరి,జబ్బిరెడ్డి వెంకటరెడ్డి, సౌమిత్రి,దాసరి పెంచలయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐలలో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

జూన్ 6 వరకు గడువు

రాజంపేట, మే 11 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలోని 3 ప్రభుత్వ, 12 ప్రైవేటు ఐటిఐల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఐటిఐలో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనే ప్రక్రియ ప్రారంభం అయినట్లు రాజంపేట ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు జూన్ 6 లోపుల ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను నమోదు చేయాలన్నారు. ఐటిఐ.ఎపి.జిఒవి.ఐఎన్ ద్వారా రిజిస్ట్రర్ చేసుకోవాలని కోరారు. పదో తరగతి పాసైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల అనంతరం సమీపంలోని ప్రభుత్వ ఐటిఐకి వెళ్లి దరఖాస్తులను అందజేసి సర్టిఫికెట్లను వెరిఫై చేయించుకోవాలని కోరారు. అలాగే ఆయా ఐటిఐల్లో ఇచ్చిన ద్రవపత్రంతో పాటు తదుపరి జరిగే కౌన్సిలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకోని అభ్యర్థుల పేర్లు మెరిట్ లిస్టులో కనిపించవని, కౌన్సిలింగ్‌కు వారు అనర్హులని స్పష్టం చేశారు.

## ఈనెల 20, 21న రాజంపేటలో ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

రాజంపేట అర్బన్, మే 11 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిర్ శతజయంతి ఉత్సవాలు ఈనెల 20, 21న రాజంపేట జిఎంసి కళామందిర్‌లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టిఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ తెలిపారు. శతజయంతి ఉత్సవాలు కుల, మత, పార్టీలకతీతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు శతజయంతి ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఎన్‌టిఆర్ పాటలు, పద్యాలు, ఏకపాత్రభినయం, మ్యాజిక్‌షో, హాస్యవల్లరి, పౌరాణిక ఏకాంత ఘట్టంలు, కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు, అన్నమయ్య నాటకంలోని చివరి ఘట్టం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులు, వివిధ రంగాల్లోని ప్రముఖులకు ఎన్‌టిఆర్ పురస్కారాలు, ఎన్‌టిఆర్ జీవిత సాఫల్య పురస్కారాలు బహుకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే కళాకారులు తమ పేర్లను ఈనెల 17 లోగా రాజంపేట ఆర్‌ఎస్ రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా ఉన్న తన కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## మేడా, ఆకేపాటిలను కలిసిన నూతన డిఎస్‌పి చైతన్య

రాజంపేట అర్బన్, మే 11 ప్రభాతవార్త



రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డిలను రాజంపేట నూతన డిఎస్‌పి విఎన్‌కె చైతన్య గురువారం కలిశారు. తాడిపత్రి నుండి రాజంపేటకు బదిలీపై వచ్చిన డిఎస్‌పి చైతన్య బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్దిసేపు నియోజకవర్గ శాంతిభద్రతలపై చర్చించారు.

## భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

-కలెక్టర్ గిరీష పి.ఎస్.



రాయచోటి, మే 11 ప్రభాతవార్త

జిల్లాలోని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు సంబంధించిన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో చేపట్టిన గాలివీడు, సంబేపల్లి, ముదివేడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు, మదనపల్లి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1, ములకలచెరువు-మదనపల్లి ఎన్హెచ్ 42 లకు భూ సేకరణ అంశంపై సంబంధిత తాసిల్దార్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఫ్ట్ స్కీములను త్వరితగతిన పూర్తి చేయడం వల్ల జిల్లా ప్రజలకు సాగు, త్రాగునీరు సమస్యలు తొలుగుతాయన్నారు. ఆయా పథకాలకు సంబంధించి పెండింగ్ పనులు, ప్రక్రియలను త్వరగా పూర్తి చేయాలన్నారు. వెలిగల్లు- గాలివీడు ఎత్తిపోతల పథకానికి పట్టా, డికెటి, ప్రభుత్వ భూమి మొత్తంగా 39.29 ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. సంబంధిత రైతులతో మాట్లాడి భూమి ధరను నిర్ణయించి వీలైనంత త్వరగా భూసేకరణ చేయాలని చెప్పారు. జరికోన ప్రాజెక్టు ద్వారా రాయచోటి నియోజకవర్గం లోని చెరువులకు ఎత్తిపోతల ద్వారా నీటిని నింపడం ప్రధాన ఉద్దేశం. ఇందుకు 26.29ఎకరాల భూమి అవసరం అవుతుంది. ఇప్పటికే సేకరించిన భూమికి రెండు రోజుల్లోగా అవార్డ్ పాస్ చేసి వెంటనే పరిహారం చెల్లించాలని సూచించారు. అలాగే ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సేకరించిన 446.5 ఎకరాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.54 కోట్లు పరిహారం త్వరితగతిన రైతులకు చెల్లించాలని... ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్డీఓ, ఎస్డీసి మరియు తాసిల్దార్లను ఆదేశించారు. మదనపల్లి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 పంపు హౌస్ పైప్ లైన్ ఏర్పాటుకు సోంపల్లి, కదిరినాధునికోట, మారెళ్ళగడ్డ లకు వచ్చే వారానికి ప్రాథమిక ప్రకటన జారీ చేయాలని హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా మదనపల్లి మొలకలచెరువు ఎన్హెచ్ 42 కు సంబంధించి అవార్డ్ పాస్ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సంబంధితలకు పరిహారం త్వరగా చెల్లించి ఆర్ అండ్ బి కి భూమిని అప్పగించాలని సంబంధిత తాసిల్దార్ ను ఆదేశించారు. రెవెన్యూ శాఖ నుంచి భూమి అప్పగించగానే వెంటనే పనులు మెదలు పెట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. జిల్లాలోని ఎత్తిపోతల పథకాలు, ఎన్ హెచ్ 42కు భూసేకరణ చేయడంలోగల వివిధ ప్రక్రియలను సంబంధిత శాఖలన్నీ భాగస్వామ్యం వహించి సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి ఆర్డీఓలు రంగస్వామి, మురళి, పీలేరు, మదనపల్లి ఎస్.డి.సీలు, సంబంధిత తాసిల్దార్లు, ఇరిగేషన్, ఆర్అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్రిప్ సౌకర్యం కోసం ఆర్‌బికెల్లో నమోదు చేసుకోవాలి

రాజంపేట అర్బన్, మే 11 ప్రభాతవార్త



రైతులు డ్రిప్ పరికరాల కోసం రైతుభరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని రాజంపేట ఉద్యానవనశాఖ అధికారి సురేష్ కోరారు. ఉద్యానవన శాఖ, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం రాజంపేట, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట రైతుభరోసా కేంద్రాల సిబ్బందికి ఎపిఎఐటి ద్వారా రాయితీపై పొలాల్లో అమర్చిన బిందు, తుంపర సేద్య పరికరాల తనిఖీ విధానం, బిందుసేద్య పరికరాల ద్వారా ఎరువుల వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఐఇఒ లు గురుసాయి, నజీర్, రైతుభరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## శివకేశవుల కళ్యాణం కమనీయం



రాజుపాళెం, మే 11, ప్రభాతవార్త,

ఒకేవేధికపైన చంద్రుడు వెన్నెలలో శివకేశవుల కళ్యాణం కమనీయంగా జరిగినది.మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో సీతారామలక్ష్మణ,గంగా,గౌరి భీమలింగేశ్వరస్వాముల నూతన ఉత్సవ విగ్రహాలకు వేదపండితులు గురవారం రాత్రి ఆలయ కమిటి చేర్మేన్ కానాల విజయలక్ష్మీ అధ్యక్షతన,ఇఒ.నరసయ్య, వైసిపి నాయకులు బలరామిరెడ్డి ఆద్వర్యంలో అంగరంగవైభవంగా కళ్యాణం నిర్వహించారు.నూతన ఉత్సవ విగ్రహాలకు మూడు రోజుట నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి నేడు కన్నుల పండుగా ఎంతో కమనీయంగా శికేశవుల కళ్యాణంను పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు తిలకించి పులకించారు.స్వామివారి కళ్యాణ ఘట్టంను నిర్వహించు సమయంలో పండితులు కళ్యాణ ఘట్టాల యొక్క శివశిష్టతను వివరించుతూ జరుపుట ఎంతగానో అలరించింది.

## ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలి

- ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు

బద్వేలు అర్బన్, మే 11 ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, ఎస్ఆర్ఎన్‌బి కళాశాల ప్రిన్సిపాల్ చిన్ని సత్యనారాయణ, తెలుగు అధ్యాపకులు చలపతి, ప్రసాద్ అన్నారు. గురువారం మైదుకూరు రోడ్‌లోని మంచినీటి చలివేంద్రం వద్ద 8వ వార్డు సచివాలయం వాలంటీర్ రాజుపాళెం సిద్దిక్, మాలేపాటి కిరణ్ కుమార్ సహకారంతో సుమారు 300 మందికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సిద్దిక్, కిరణ్ కుమార్ సహృదయంతో ముందుకొచ్చి ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అన్నారు. నేటి సమాజంలో ప్రతిఒక్కరూ సేవా భావం కలిగి ఉండడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. మండుతున్న ఎండలో పట్టణానికి వివిధ గ్రామాల నుండి వివిధ రకాల పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రతి రోజూ దాతల సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో ఆనందదాయకం అన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా మన బద్వేలు పట్టణంలో బలిజ సేవా సంఘం తరుపున పోరుమామిళ్ళ రోడ్ కూరగాయల మార్కెట్ దగ్గర చలివేంద్రం, యాదవ సేవా సంఘం తరుపున నెల్లూరు రోడ్‌లో, అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయం తరుపున మైదుకూరు రోడ్, సిద్దవటం రోడ్ ఎస్సీ హాస్టల్ వద్ద మంచినీటి చలివేంద్రం, మజ్జిగ వితరణ కార్యక్రమం, అలాగే జనసేన తరుపున బసవి రమేష్ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీ ఎదురుగా ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి పట్టణంలో నాలుగు ప్రదాన రహదారులలో ప్రత్యేక చలివేంద్రాల ద్వారా ప్రజల దాహార్తిని తీర్చడం జిల్లాలో మరెక్కడ కూడా లేదని వారు చలివేంద్రం ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ట్రెజరర్ పెసల సుధాకర్, చెక్కా అనిల్, ఉరిమి నాగేంద్ర, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కందుల నాని ప్రీమియర్ లీగ్‌లి విజేతకు బహుమతులు ప్రధానం

కడప, మే 11ప్రభాతవార్త:




కడప నగరంలో సి ఎస్ ఐ క్రీడా ప్రాంగణంలో గత నెల ఏప్రిల్ 27వ తేదీన జరిగిన కందుల నాని ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు బహుమతులు ప్రధాన కార్యక్రమం ఈరోజు నిర్వహించారు. ఈ లీగ్ పోటీల్లో రాజేష్ -11జట్టుపై కొండా -11 జట్ల మధ్య హోరా హోరీగా జరిగిన ఈ పోటీల్లో కొండా -11 జట్టు విజయం సాధించారు. విజేతగా నిలిచిన ఈ (కొండా -11) జాట్టుకు ఒక లక్ష రూపాయలు, ట్రోఫీని కందుల నాని గారు అందజేశారు. రన్నర్స్‌గా నిలిచిన (రాజేష్ లెవెన్) జట్టుకు 50 వేల రూపాయలు మరియు ట్రోఫీని కన్స్ట్రక్షన్స్ అధినేత రోహిత్ అందజేశారు. కార్యక్రమంలో కందుల గ్రూప్ ఎండి డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) గారు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి. ప్రేమ్ కుమార్ గారు, ఆర్గనైజర్స్ గిఫ్టీ పాల్, రెన్ని తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలకొండ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

– ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మెన్, ప్రముఖులు హాజరు

వీరబల్లి, మే 11ప్రభాతవార్త:



మండలంలోని సోమవరం పంచాయతీ పుత్తావాండ్లపల్లిలో ఇటీవల నూతనంగా నిర్మించిన పాలకుండా వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఆలయ ధర్మకర్త వి.ఆర్. వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి, ఉభయ జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఇతర ప్రముఖులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. అంతేకాక గత రెండు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించడం జరుగుతున్నది. ప్రజలకు రెండు రోజుల నుండి అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. గురువారం జరిగిన హోమం కార్యక్రమానికి పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి తన కుటుంబం సామేతంగా హాజరయ్యారు. వారితో పాటు విఆర్ కుటుంబ సభ్యలు కలిసి హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం జరిగే విగ్రహ ప్రతిష్టకు మండలంలోని ప్రజలందరూ పాల్గొని దేవుని కళ్యాణోత్సవంను ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించి దేవుని ఆశీస్సులు పొందాలన్నారు. హాజరైన భక్తులకు అన్నప్రసాదాలు ఉంటాయన్నారు.

## పంటల సాగులో సలహాలు పాటించాలి

వేంపల్లె, మే 11, ప్రభాతవార్త ః

రైతులు పంటల సాగులో అధికారుల సలహాలు పాటించాలని ఇల్లా వనరుల కేంద్రం శాస్త్రవేత్త ప్రత్యూష అన్నారు. వేంపల్లె మండ లంలోని రైతులకు, ఆర్బీకే సిబ్బందికి గురువారం రైతులకు శిక్షణ, క్షేత్ర సందర్శన అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త ప్రత్యూష మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సంవత్సరానికి సాగు సమాయత్తంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వివిధ యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం గురించి వివరించారు. ఆత్మ డీపీవో పద్మలత, మండల వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లూరు మాతమ్మ ఉత్సవాలకు 'మేడా' 50 వేలు వితరణ

రాజంపేట అర్బన్, మే 11 ప్రభాతవార్త



మండలంలోని గుండ్లూరు అరుంధతివాడ మాతమ్మ ఆలయ ఉత్సవాల నిర్వహణ కోసం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి 50 వేల నగదును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ మేరకు గురువారం ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు, ఎమ్మెల్యేలు కలిశారు. తక్షణం ఎమ్మెల్యే తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సొమ్మును నిర్వాహకులకు అందజేశారు.

## ప్రజా సమస్యలపై స్పందించండి

ధ్వజారెడ్డి, సాయిలు




రైల్వేకోడూరు రూరల్, మే 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో ప్రజా సమస్యల పట్ల అధికారులు వెనువెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఉప మండలాధ్యక్షుడు ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ సాయిలు అన్నారు. ఈ సందర్భంగా తహశిల్దారు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, ఏ అధికారి అయితే నిర్లక్ష్యంగా ప్రజా సమస్యల పట్ల ఉంటారో జగనన్నకు చెబుదామని ఈ కార్యక్రమం ద్వారా ఫిర్యాదులు వెళతాయని, ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గుర్తించుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో మండలంలోని సంబంధిత అధికారులు ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని వారి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, శ్రీరామ్‌వినోద్, బత్తల సుబ్రమణ్యం, బుల్లెట్ శివ, రమణారెడ్డి, సిద్ధయ్య, మల్లు క్రిష్ణారెడ్డి, రమణతో పాటు ప్రముఖులు పాల్గొన్నారు.

